తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక :290 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, మంగళవారం జనవరి 28, 2025, పేజీలు -12, వెల -5/-

%Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



- రాహుల్ వెన్నంటి నడుస్తున్నాం
- ఇండోర్ ర్యాలీలో సిఎం రేవంత్ రెడ్డి

## రాజ్యాంగ పరిరక్షణకు తామంతా పోరాడుతున్నాం

**తెలుగు వెలుగు,ఇండోర్,జనవరి27:** రాజ్యాంగ పరిరక్షణకు తామంతా రాహుల్ గాంధీ వెన్నంటి పోరాడుతున్నా మని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇది ఎన్నికల ర్యాలీ కాదని, ఒక యుద్ధమని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఈ పోరాటం చేస్తున్నామని చెప్పారు. ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఇండోర్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ఈ పరిణామాన్ని గ్రహించే పోరాడుతున్నారని చెప్పారు. గజనీ మహమ్మద్ హిందుస్థాన్‌ను దోచుకునేందుకు యత్నించినట్టు మోదీ రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ పేరుతో కొనసాగుతున్న బ్రిటీష్ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు రాహుల్ పోరాడుతున్నారని చెప్పారు. ఇది గాంధీ పరివార్, గాడ్సే పరివార్ ల మధ్య సాగుతున్న యుద్ధమని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రక్షిస్తుందని, రిజర్వేషన్లు కాపాడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మధ్య ప్రదేశ్ లోని ఇండోర్ లో జరిగిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీకి హాజరైన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ, అమిత్ షా రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు.

వివరాలు 2లో

## ప్రపంచాభివృద్ధిలో భారతదేశ యువత కీలక భూమిక

- వీరి భాగస్వామ్యం లేకుండా అభివృద్ధిని ఊహించలేం
- ఎన్‌సిసి ర్యాలీలో ప్రధాని మోడీ ఉద్ఘాటన



**తెలుగు వెలుగు,న్యూఢిల్లీ,జనవరి 27:** ప్రపంచాభివృద్ధిలో భారతదేశ యువత కీలక భూమిక వహిస్తోందని, వీరి భాగ స్వామ్యం లేకుండా ప్రపంచాభివృద్ధిని ఊహించలేమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దశాబ్దాలుగా దేశ యువత ఎదుర్కొంటున్న సమస్యలను తొలగించేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ఢిల్లీలోని కరియప్ప గ్రౌండ్స్‌లో సోమవారంనాడు జరిగిన నేషనల్ క్యాడెట్ కార్ప్స్ ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు. ఎన్‌సీసీ డవలప్‌మెంట్‌కు గత కొన్నేళ్లుగా ప్రభుత్వ పనితీరు తనకు చాలా సంతృప్తిని ఇచ్చిందని మోదీ అన్నారు. 170 సరిహద్దు ప్రాంతాలు, సుమారు 100 తీరప్రాంత సరిహద్దులకు ఎన్‌సీసీసీ క్యాడెట్లు విస్తరించారని, తద్వారా ఆయా ప్రాంతాల్లో నివసించే వారికి ఎంతో ప్రయోజనం చేకూరిందని చెప్పారు. 'ఒకే దేశం ఒకే ఎన్నికలు'పై డిబేట్‌ను ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు కొనసాగించాలని, దేశ యువత భవిష్యత్తుకు ఏకకాలంలో ఎన్నికలు కీలకమని అన్నారు. ప్రతి నెలలోనూ ఎన్నికలు జరుగుతూ పోతుంటే కాలేజీలు, విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు సమయం ఎక్కడ దొరుకుతుందని ప్రశ్నించారు. వికసిత్ భారత్' ఉద్దేశాలపై ఎన్‌సీసీ క్యాడెట్లతో సహా దేశ యువత దృష్టిసారించాలని మోదీ కోరారు. దేశ వికాశంతోనే భారత్ అంతర్జాతీయంగా

వివరాలు 2లో



## కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలుస్తుంది

- మోదీ సర్కార్‌కు వ్యాపారులే ముఖ్యం
- జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీలో రాహుల్

**తెలుగు వెలుగు,ఇండోర్,జనవరి27:** కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలుస్తుందని, వారికి అండగా ఉంటుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. తాము అధికారంలో ఉన్న తెలంగాణలో కులగణన సర్వేను విజయవంతంగా పూర్తి చేశామని చెప్పారు. రిజర్వేషన్లలో ఓబీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

వివరాలు 2లో

## తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రికార్డు

- ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభం
- 6,15,677 మంది అర్హులకు లబ్ది
- రైతు భరోసా, ఆత్మీయ భరోసాకు రూ. 579 కోట్లు విడుదల




**తెలుగు వెలుగు,హైదరాబాద్,జనవరి27:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మరో రికార్డు నెలకొల్పింది. ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాలను విజయవంతంగా ప్రారంభించటంతో పాటు.. అక్కడికక్కడే 6,15,677 మంది అర్హులకు లబ్ది కల్పించింది. అదే రోజున రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఆర్థికశాఖ రూ. 579 కోట్లు విడుదల చేసింది. లక్షలాది మంది రైతులు, వ్యవసాయ కూలీల కుటుంబాల్లో ఈ నిధులు జమ కావటంతో రాష్ట్రమంతటా ఆనందం వెల్లివిరిసింది. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించిన

వివరాలు 2లో



## రేవంత్ రెడ్డికి బుద్ధి ప్రసాదించాలని.. గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు ఇద్దాం : కేటీఆర్

**తెలుగు వెలుగు,హైదరాబాద్,జనవరి27:** కాంగ్రెస్ అనేక అబద్ధపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. అబద్దాలతో పాలన కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డికి బుద్ధి ప్రసాదించాలని జనవరి 30వ తేదీన మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు ఇద్దామని బీఆర్ఎస్వీ నేతలకు, విద్యార్థులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం కేటీఆర్ మాట్లాడారు.జనవరి 30వ తేదీన మహాత్మా గాంధీ వర్ధంతి.. బాపును తలచుకుంటూ.. కాంగ్రెస్ మోసాన్ని ఎండగడుతూ ఒరిజినల్ గాంధీ.. ఈ డూప్లికేట్ గాంధీలకు బుద్ధి తెచ్చేలా

వివరాలు 2లో

## సరస్వతీ నది పుష్కరాలకు రూ.25 కోట్ల నిధులు మంజూరు



**తెలుగు వెలుగు,హైదరాబాద్,జనవరి27:** భూపాల పల్లిలోని కాళేశ్వరం క్షేత్రంలో మే 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న సరస్వతీ నది పుష్కరాలకు రూ. 25 కోట్లు మంజూరు చేసినందుకు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సిఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సరస్వతీ నది పుష్కరాలకు లక్షలాదిగా భక్తులు వచ్చే పరిస్థితుల నేపథ్యంలో భక్తులకు మౌలిక సౌకర్యాల కల్పనతో పాటు, స్నాన ఘట్టాల నిర్మాణం, రోడ్ల విస్తరణ,డ్రైనేజీల నిర్మాణం తదితర పనులను పకడ్బందీగా చేపట్టాలని మంత్రి సురేఖ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్‌లను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనులు చేపట్టి పుష్కరాలను విజయ వంతంగా నిర్వహించాలని మంత్రి సురేఖ సూచించారు. రాష్ట్ర ఏర్పాటుకు పూర్వం 2013లో వచ్చిన సరస్వతీ నది పుష్కరాలను కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్వహించిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. స్వరాష్ట్రంలో గతంలో కంటే మిన్నగా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా, అత్యంత వైభవోపేతంగా సరస్వతీ నది పుష్కరాలను

వివరాలు 2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

- మాజీ ఏఎస్పీ తిరుపతన్నకు బెయిల్ మంజూరు
- 10 నెలలు జైలులో గడిపిన తిరుపతన్న



**తెలుగు వెలుగు,హైదరాబాద్,జనవరి27:** తెలంగాణలో అత్యంత సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇన్నాళ్లు అరెస్ట్‌లు, దర్యాప్తులు, విచారణల తర్వాత– ఈ కేసులో ఫస్ట్ బెయిల్ వచ్చింది. మాజీ ఏఎస్పీ తిరుపతన్నకు బెయిల్ లభించింది. షరతులతో కూడిన బెయిల్ ను సుప్రీంకోర్టు మంజూరు చేసింది. ట్యాపింగ్ కేసులో 10 నెలలుగా జైల్లో గడిపారు మాజీ పోలీస్ అధికారి తిరుపతన్న బెయిల్ అనంతరం విడుదల కానున్నారు. రాజకీయ నేతల ఆదేశాల మేరకు అందరి ఫోన్లను ట్యాప్ చేశారని, హైకోర్టు జడ్జిల ఫోన్లు కూడా ఇందులో ఉన్నాయని మాజీ ఏఎస్పీ తిరుపతన్నపై ఆరోపణలు ఉన్నాయి. ఆధారాలు చెరిపేయడంలోనూ ఆయనదే కీలక పాత్ర అనే అభియోగాలు కూడా ఉన్నాయి. 2023 డిసెంబర్ 3న

వివరాలు 2లో

## మీ పథకాలకు మీరు ఏమైనా పేర్లు పెట్టుకోండి..

- కానీ కేంద్ర పథకాల పేర్లు మార్చితే ఊరుకోం
- కేంద్రం ఇచ్చే పథకాలకు ప్రధాని మోదీ ఫొటో ఎందుకు పెట్టరు
- ప్రజలను మాయచేస్తున్న రేవంత్‌రెడ్డి : బండిసంజయ్




## సుప్రీంలో ఉదయనిధికి ఊరట

- సనాతన ధర్మంపై కేసు తోసిపుచ్చిన ధర్మాసనం



## రాజ్యాంగ పరిరక్షణకు తామంతా పోరాడుతున్నాం

(మొదటి పేజీ తరువాయి)

లోక్ సభ ఎన్నికల సమయంలో బీజేపీ 400 సీట్లు అడిగిందని, అబ్ కీ బార్ చార్ సౌ పార్ అనే నినాదంతోనే ప్రజల్లోకి వెళ్లిందని అన్నారు. ప్రజలు వాళ్ల కుట్రలను గ్రహించే 240 సీట్లకు పరిమితం చేశారని సీఎం రేవంత్ చెప్పారు. రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణ బీజేపీ విధానమని పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డ నాటి నుంచి బీజేపీ నేతలు ఆందోళనలో ఉన్నారని అన్నారు. 2025 వాళ్లకు కీలకంగా మారిందని అన్నారు. బీజేపీ కుట్రలను తిప్పికొట్టేందుకే తాము జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీ నిర్వహిస్తున్నామని సీఎం చెప్పారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలోనూ రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణే ధ్యేయమని చెప్పారని, దానికి కట్టుబడే కాంగ్రెస్ పార్టీ పోరాటాలు సాగిస్తోందని అన్నారు. బీజేపీకి అంబేద్కర్ పేరు అన్నా.. రాజ్యాంగం, రిజర్వేషన్లు అన్నా నవ్వులాటగా మారాయని అన్నారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రపంచాభివృద్ధిలో భారతదేశ యువత కీలక భూమిక

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నత స్థాయికి చేరుకుంటుందన్నారు. 2014లో 14 లక్షల మంది ఎన్‌సీసీ క్యాడెట్లు ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య 20 లక్షలకు చేరుకుందని, వీరిలో 8 లక్షల మందికి పైగా మహిళలే ఉండటం గర్వకారణమని చెప్పారు. ప్రపంచ ంలోనే అతిపెద్ద యూనిఫార్మ్‌డ్ యూత్ ఆర్గనైజేషన్‌గా ఎన్‌సీసీ నిలవడం, డిజాస్టర్ మేనేజిమెంట్‌తో సహా అన్ని రంగాలకు ఎన్‌సీసీ సేవలు విస్తరిస్తుండటం ముదావహమని చెప్పారు.

## రేవంత్ రెడ్డికి బుద్ధి ప్రసాదించాలని.. గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు ఇద్దాం : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఒక ప్రోగ్రామ్ తీసుకుందాం. జనవరి 30 నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అవుతుంది కాబట్టి.. 420 హామీలపై ప్రశ్నిద్దాం. గాంధీ విగ్రహం వద్దకు వెళ్లి వినతపత్రం ఇస్తూ.. సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీ కలలోకి వచ్చి.. రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేట్టు ఆదేశాలు ఇవ్వండంటూ వినతిపత్రం ఇద్దాం. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.వ్యవసాయ శాఖ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నేతృత్వంలో రైతుల ఆత్మహత్యలపై ఏర్పాటు చేసిన అధ్యయన కమిటీ ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలో పర్యటించి.. ఆ రైతుల కుటుంబాల్లో భరోసా నింపింది. ఆదిలాబాద్‌లో బ్యాంకులోనే రైతు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ 420 రోజుల్లో 410 మంది రైతులు చనిపోయారు. గురుకులాల్లో పెద్ద ఎత్తున పిల్లలు ఆత్మహత్య చేసుకుంటున్నారు. హయత్‌నగర్‌లో మైనార్టీ గురుకులంలో ఇవాళ ఓ విద్యార్థిని చనిపోయింది. మెట్‌పల్లిలో ఆరుగురు విద్యార్థులకు పాము కరిచిందని కేటీఆర్ గుర్తు చేశారు.గురుకుల విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పి.. బీఆర్ఎస్వీ నేతృత్వంలో గురుకులాల బాట కార్యక్రమం చేపడితే.. ప్రభుత్వం కళ్లు తెరిచింది. మంత్రులు, కలెక్టర్లు గురుకులాల్లో పర్యటించారు. రెండు రోజులు మంత్రులు డ్రామాలు ఆడి.. మళ్లీ గురుకులా వైపు కన్నెత్తి చూడడం లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 30 మంది పైచిలుకు నేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆటో డ్రైవర్లు కూడా ఆత్మహత్య చేసుకున్నారు. వీరందరని ఆదుకోండి.. ఇకనైనా మొద్దునిద్ర వీడండి అని ప్రభుత్వానికి సూచించాం. 420 హామీల మోసాలను ఇంటింటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.

## చైతన్య విద్యాసంస్థలకు భారీ షాక్

**తెలుగు వెలుగు,హైదరాబాద్,జనవరి27:** మాదాపూర్‌లోని శ్రీచైతన్య విద్యాసంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్‌ను ఆహార భద్రతా విభాగం అధికారులు రద్దు చేశారు. గత శుక్రవారం శ్రీచైతన్య కిచెన్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేల మందికి భోజనం తయారు చేస్తున్న వంటగదిలో పాడైపోయిన ఆహార పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. సుమారు 125 కిలోల గడువు తీరిన ఆహార పదార్థాలను అధికారులు సీజ్ చేశారు. బియ్యం, కూరగాయలు, పప్పుదినుసులను అపరిశుభ్ర వాతావరణంలో స్టోర్ చేస్తున్నట్టు గుర్తించారు. కిచెన్, స్టోర్ రూమ్‌లో బొద్దింకలు, ఎలుకలు తిరుగుతున్నట్టు తేల్చారు. ఈ వంటగది నుంచే గ్రేటర్ హైదరాబాద్‌లోని చైతన్య కాలేజీల హాస్టళ్లకు ఆహారం సరఫరా చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఇక్కడ వండే భోజనాన్నే హాస్టళ్లలోని వేల మంది విద్యార్థులకు రోజూ అందజేస్తున్నట్లు నిర్ధారించారు. కిచెన్ మొత్తం అపరిశుభ్రంగా ఉండడంపై ఆహార భద్రతా విభాగం అధికారులు యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కిచెన్‌ను సీజ్ చేయాలని, ఫుడ్ లైసెన్స్ రద్దు చేయాలని ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు. ఈ మేరకు మాదాపూర్(ఖానామెట్)లోని చైతన్య విద్యాసంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్ రద్దు చేస్తూ ఉన్నతాధికారులు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. వంటగదిలో ఆహార తయారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. ఉత్తర్వులు ఉల్లంఘించి ఆహారం తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రికార్డు

(మొదటి పేజీ తరువాయి)

విధంగానే ప్రజా పాలనలో నాలుగు సంక్షేమ పథకాలు విజయవంతంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజునే లక్షలాది మంది ఈ సంక్షేమ పథకాలను అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఎంపిక చేసిన 563 గ్రామాల్లో ఈ పథకాలను ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించింది.విద్యార్థులకు నాసిరకం భోజనం.. తీరు మార్చుకోని సెంట్రల్ కిచెన్ సిబ్బందిఆయా గ్రామాల్లో ఉన్న రైతులకు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆర్థిక సాయాన్ని అప్పటికప్పుడే వారి ఖాతాల్లో జమ చేసింది. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేసింది. గూడు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందించింది. రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న కుటుంబాలకు కొత్త కార్డులు జారీ చేసింది. పాత కార్డుల్లో అదనంగా సభ్యులను నమోదు ప్రక్రియను పూర్తి చేసింది. మొదటి రోజునే రాష్ట్ర ప్రభుత్వం రూ.569 కోట్ల రైతు భరోసా విడుదల చేసింది. మొత్తం 32 జిల్లాల్లో 563 గ్రామాలలో 4,41,911 మంది రైతులకు ఎకరానికి రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించింది. ఒక్క రోజులోనే మొత్తం రూ.569 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసింది. మొదటి రోజునే 9,48,333 ఎకరాల విస్తీర్ణంలోని భూమికి రైతు భరోసాను చెల్లించింది. 26వ తేదీన బ్యాంకులకు సెలవు దినం కావటంతో.. 27వ తేదీ ఉదయం నుంచి ఈ రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమయ్యాయి. తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. మొదటి విడతగా రూ.6 వేలు చెల్లించింది. తొలి రోజున దాదాపు 18180 వేల వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఈ నగదు సాయాన్ని వారి ఖాతాల్లో జమ చేసింది. ఈ పథకానికి తొలి రోజునే ఆర్థిక శాఖ రూ.10.91 కోట్లు విడుదల చేసింది. గత పదేండ్లుగా కొత్త రేషన్ కార్డులకు ఎదురుచూసిన తెలంగాణ ప్రజల నిరీక్షణ ఫలించింది. ప్రజా ప్రభుత్వం అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ ప్రారంభించింది. వీటితో పాటు పాత రేషన్ కార్డుల్లో అదనపు కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసింది. తొలి రోజున 531 గ్రామాల్లో 15414 కొత్త కార్డులు ఇచ్చింది. వీటిలో 51912 మంది కుటుంబ సభ్యులు లబ్ది పొందారు. వీటితో పాటు అదనపు సభ్యులను చేర్చాలంటూ 1.02 లక్షల మంది కార్డుదారులు దరఖాస్తు చేసుకున్నారు. ఏళ్లకేళ్లుగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించింది. ఇప్పటికే ఉన్న కార్డుల్లో అదనంగా 1,03,674 మంది కుటుంబ సభ్యులను నమోదు చేసింది. వచ్చే నెల నుంచి వీరికి రేషన్ పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయనుంది. గూడు లేని నిరుపేదల కు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో తొలి రోజునే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. మొత్తం 72 వేల మంది పేదలకు ఇళ్ల పత్రాలను అందించింది.

# కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలుస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

పేదలకు, ఓబీసీలకు న్యాయం జరిగేలా పోరాడుతామని అన్నారు. సోమవారం ఇండోర్ లో నిర్వహించిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీలో ఆయన మాట్లాడుతూ.. మోదీ సర్కారుకు వ్యాపారులే ముఖ్యమని విమర్శించారు. బీజేపీ రాజ్యాంగ వ్యతిరేక విధానాలను అవలంబి స్తోందని అన్నారు. స్వాతంత్రోద్యమాన్ని అవమానపర్చేలా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. అమిత్ షా సాక్షాత్తూ పార్లమెంటులోనే అంబేద్కర్ ను అవమాన పర్చారని అన్నారు. దేశంలో 90శాతం మందికి చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కడం లేదని, జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేయాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని రాహుల్ గాంధీ చెప్పారు. రిజర్వేషన్లలో ముఖ్యంగా ఓబీసీలకు అన్యాయం జరుగుతోందని అన్నారు. మోదీ ప్రభుత్వం దేశంలోని విద్యా వ్యవస్థలను భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. జీఎస్టీ పేరుతో ప్రజలను లూటీ చేస్తోందని అన్నారు. కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తాము పోరాడుతున్నామని రాహుల్ గాంధీ చెప్పారు. ఈ సందర్భంగా భాజపా , ఆర్ఎస్ఎస్‌లపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో స్వాతంత్ర్యం పూర్వం నాటి పరిస్థితులను కోరుకుంటున్నాయని ఆరోపించారు. ప్రజలను మరోసారి బానిసలుగా మారుస్తున్నారని ఆరోపణలు చేశారు. 'ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ రాజ్యాంగంపై దాడికి పాల్పడుతున్నారు. భాజపా, ఆర్ఎస్ఎస్ నుంచి కాంగ్రెస్ రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం చేస్తోంది. దేశంలో స్వాతంత్య్రానికి పూర్వం నాటి పరిస్థితులను భాజపా, ఆర్ఎస్ఎస్ మళ్లీ కోరుకుంటున్నాయి. దళితులు, వెనుకబడిన వర్గాలు, ఆదివాసీలు, పేదలను మరోసారి బానిసలుగా మారుస్తున్నాయి. రాజ్యాంగం మారిన రోజు ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు ఉండవు' అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా రాహుల్ దేశ విద్యా వ్యవస్థ గురించి ప్రస్తావించారు. 'ప్రైవేటు వ్యవస్థలో విద్య, వైద్య రంగాల యాజమాన్యం ఎవరి చేతిలో ఉంది..? మన భారత విద్యా రంగం స్టాంపులు, సర్టిఫికేట్ల వ్యవస్థగా మారింది. సర్టిఫికేట్లు వస్తే.. ఉద్యోగాలు వస్తాయని కోట్లాది మంది ప్రజలు భావిస్తున్నారు. ఇదంతా పచ్చి అబద్ధం. అలా చేస్తే మీ పిల్లలు దేశంలో ఎలాంటి ఉపాధి పొందలేరు. ఈ బిలియనీర్లు దేశ ఉపాధి వ్యవస్థను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు, ఆర్ఎస్ఎస్ నేతలపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విరుచుకుపడ్డారు. 'ప్రస్తుతం హస్తం పార్టీని తప్పుపడుతున్న ఆర్ఎస్ఎస్ నేతలు స్వాతంత్య్రం కోసం ఎటువంటి పోరాటం కూడా చేయలేదు. పేదరికం, నిరుద్యోగం నుంచి ప్రజలు విముక్తి పొందాలంటే రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల ఫలితాలు రాగానే ఆధారాలు ధ్వంసం చేసిట్టుగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో ఆరెస్టైన తిరుపతన్న పది నెలలుగా జైలులో ఉండగా.. తాజాగా ఆయనకు బెయిల్ ఇచ్చింది సుప్రీం కోర్ట్. వాస్తవానికి ఫోన్ ట్యాపింగ్ కేస్ లో అరెస్ట్ అయ్యిన వారిలో మొదటి వ్యక్తి తిరుపతన్న.. ఫోన్ ట్యాపింగ్ కేసులో నలుగురిని గత ఏడాదిలో హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు.. అడిషనల్ ఎస్పీ ప్రణీత్ రావ్, అడిషనల్ ఎస్పీ భుజంగ రావ్, అడిషనల్ ఎస్పీ తిరుపతన్న, మాజీ టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావ్ లను పోలీసులు అరెస్ట్ చేసారు. దాదాపు 10 నెలలకు పైగా జైల్ లోనే ఉన్నారు. బయటికి వచ్చేందుకు అనేక సార్లు బెయిల్ పిటిషన్ లు దాఖలు చేసినప్పటికీ రిజెక్ట్ అవుతూ వచ్చాయి. హై కోర్టులో పలుమార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ ఇక్కడ ఊరట లభించలేదు. తాజాగా సుప్రీం కోర్టును ఆశ్రయించగా అడిషనల్ ఎస్పీ తిరుపతన్నకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. తిరుపతన్నను గత ఏడాది 24న ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో అదే సమయంలో మరో అడిషనల్ ఎస్పీ భుజంగరావు ఉన్న సైతం పోలీసులు అరెస్టు చేశారు. వీరిద్దరూ అనేకసార్లు లోయర్ కోర్టుతో పాటు హైకోర్టులోను బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. ఇప్పటివరకు ఎవరికీ పూర్తిస్థాయిలో బెయిల్ మంజూరు కాలేదు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై దేశ వ్యాప్తంగా చర్చ జరిగింది. రాజకీయ ప్రత్యర్థులు, హైకోర్టు జడ్జిలు, జర్నలిస్టుల ఫోన్లను ట్యాప్ చేసినట్టు పోలీసులు ఆరోపణలు మోపారు.. వీటికి సంబంధించి కోర్టులో ఇంకా కేసులు నడుస్తూనే ఉన్నాయి. ఈ కేసులో రెగ్యులర్ బెయిల్ పొందిన మొదటి వ్యక్తి తిరుపతన్న.. సుప్రీం కోర్టు ఆదేశాలతో జైలు నుంచి విడుదల కానున్నారు.

# సుప్రీంలో ఉదయనిధికి ఊరట

- సనాతన ధర్మంపై కేసు తోసిపుచ్చిన ధర్మాసనం

**తెలుగు వెలుగు,న్యూఢిల్లీ,జనవరి27:** సనాతన ధర్మంపై విమర్శలకు సంబధించిన కేసులో తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్‌కు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. సనాతన ధర్మంపై వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన మూడు రిట్ పిటిషన్లను విచారించేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద ఇవి ఎలా పరిగణనలోకి తీసుకుంటారని ప్రశ్నించిన జస్టిస్ బేలా ఎం.త్రివేదీ, జస్టిస్ ప్రసన్న బి.వరాలేలతో కూడిన ధర్మాసనం.. ఈ పిటిషన్లను తోసిపుచ్చింది. సెప్టెంబరు 2023లో తమిళనాడులో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి మాట్లాడుతూ.. 'సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి' అంటూ వ్యాఖ్యానించారు. ఇది సామాజిక న్యాయానికి వ్యతిరేకమన్నారు. అనంతరం తన వ్యాఖ్యలు ఎవరి మనోభావాలు దెబ్బతీసే ఉద్దేశంతో చేసినవి కావని పేర్కొన్నప్పటికీ.. హిందూ సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ క్రమంలోనే ఉదయనిధిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ సుప్రీం కోర్టులోనూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి.



# మీ పథకాలకు మీరు ఏమైనా పేర్లు పెట్టుకోండి..

- కానీ కేంద్ర పథకాల పేర్లు మార్చితే ఊరుకోం
- కేంద్రం ఇచ్చే పథకాలకు ప్రధాని మోదీ ఫొటో ఎందుకు పెట్టరు
- ప్రజలను మాయచేస్తున్న రేవంత్‌రెడ్డి : బండిసంజయ్



**తెలుగు వెలుగు,హైదరాబాద్,జనవరి27:** మీ పథకాలకు ఏమైనా పేర్లు పెట్టుకోండి.. కానీ కేంద్ర పథకాలకు పేర్లు మార్చితే ఊరుకోమని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర సంక్షేమ పథకాల పేర్లను మార్చితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండా కేంద్రమే నేరుగా ప్రజలకే అందిస్తుందన్నారు. పరిస్థితి అంత వరకు తీసుకురావొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో పేదలకు ఎట్టి పరిస్థితిల్లోనూ తాము అన్యాయం చేయబోమని స్పష్టం చేశారు. ప్రజలందరికీ ఉచితంగా బియ్యం కేంద్రమే ఇస్తోంది కదా... గరీబ్ కళ్యాణ్ యోజన అని పేరు పెడితే తప్పేంది? ప్రధాని ఫోటో ఎందుకు పెట్టరు అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఖర్చయ్యే సంక్షేమ పథకాలకు ఎవరి పేరు పెట్టుకున్నా తమకు అభ్యంతరం లేదని.. కాంగ్రెస్‌కు నచ్చితే ఒసామా బిన్ లాడెన్, దావూద్ ఇబ్రహీం పేర్లు పెట్టుకున్నా అభ్యంతరం లేదంటూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అభివృద్ధి విషయంలో కేంద్రం పూర్తిగా సహకరిస్తోందన్నారు. గత 10 ఏళ్లలో రూ.12 లక్షల కోట్లకుపైగా కేంద్రం ఖర్చు చేసిందని తెలిపారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే అని స్పష్టం చేశారు. రైతు భరోసా, కమ్యూనిటీ హాల్, స్మశాన వాటిక, వీధి దీపాలు, రోడ్ల పైసలన్నీ కేంద్ర ప్రభుత్వానివే అని చెప్పుకొచ్చారు. ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేనేలేదన్నారు. "మండలానికి ఒక గ్రామంలోనే నాలుగు పథకాలకు ఎంపిక చేసి లబ్ది చేయడమేంది? మిగిలిన గ్రామాల ప్రజలు కాంగ్రెస్‌కు ఓట్లేయలేదా? రాష్ట్ర ప్రజలకు ఇంత దుర్మార్గంగా చీటింగ్ చేస్తారా? రాష్ట్ర ప్రజలందరికీ లబ్ది చేకూరుస్తామని చెప్పి మండలానికి ఒక గ్రామానికి లబ్ది చేకూర్చడం నీచం. కాంగ్రెస్ నేతల జేబుల నుంచి రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఖర్చు చేస్తున్నారా? లేక పాకిస్తాన్..బంగ్లాదేశ్ నుంచి తెచ్చి ఖర్చు చేస్తున్నారా? ప్రజలు కట్టిన పన్నులతోనే కేంద్రమైనా, రాష్ట్రమైనా ఖర్చు చేస్తోంది కదా? గతంలో పీఎం ఆవాస్ యోజన పేరుతో 2 లక్షల 40 వేల ఇండ్లను కేంద్రం మంజూరు చేస్తే... కేసీఆర్ ఒక్క ఇల్లు కట్టకుండా ప్రజలను రోడ్డున పడేసింది నిజం కాదా? డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసింది నిజం కాదా?" అంటూ ప్రశ్నలు కురిపించారు. పద్మ అవార్డుల జాబితాను పంపేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి పంపాలని హితవుపలికారు. గద్దర్‌కు ఎట్లా పద్మ అవార్డులిస్తామని ప్రశ్నించారు.వందల మంది బీజేపీ కార్యకర్తలు నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేస్తే... నక్సలైట్లతో కలిసి హత్య చేయించిన వ్యక్తి గద్దర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ సెంటిమెంట్‌తో ఎవరు లాభపడ్డారో... ఎవరు బలైపోయారో ప్రజలందరికీ అర్థమైందని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

## సరస్వతీ నది పుష్కరాలకు రూ.25 కోట్ల నిధులు మంజూరు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.**ముక్తీశ్వరస్వామి దేవస్థానం ఈఓ మారుతిపై వేటు...** సింగర్ మధుప్రియ సాంగ్ షూటింగ్ వివాదం నేపథ్యంలో దేవాదాయ శాఖ అధికారులపై వేటుపడింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని శ్రీకాళేశ్వర ముక్తేశ్వర దేవాలయంలో సింగర్ మధుప్రియ సాంగ్ షూటింగ్ వివాదానికి సంబంధించి దేవాదాయశాఖ విచారణ జరిపింది. ఈ నేపథ్యంలోనే శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి దేవస్థానం ఈఓ మారుతిపై బదిలీ వేటు పడింది. ఆలయ ఈఓను కరీంనగర్ జిల్లా మానుకొండూర్ గుట్టుదుద్దనపల్లి శ్రీఆంజనేయస్వామి ఆలయానికి దేవాదాయశాఖ అధికారులు బదిలీ చేశారు. మారుతి స్థానంలో కాళేశ్వర ముక్తేశ్వరస్వామి ఆలయానికి గతంలో ఈఓగా పనిచేసికొడవటంచ లక్ష్మీనరసింహ దేవస్థానానికి బదిలీ అయిన గ్రేడ్-1 అధికారిమహేశ్‌కు మళ్లీ బాధ్యతలు అప్పగించారు. అలాగే షూటింగ్ సమయంలో విధుల్లో ఉన్న అర్చకుడు రామకృష్ణకు అధికారులు నోటీసులు జారీ చేశారు. కాగా, ఈనెల 20వ తేదీన అనుమతి లేకుండా ముక్తేశ్వర ఆలయ గర్భగుడిలో సింగర్ మధుప్రియ ప్రైవేటు ఆల్బమ్ షూటింగ్ చేశారు.

# రీజనల్ రింగ్ రోడ్ చుట్టూ రైల్వే లైన్ .... !

**•పరిశీలిస్తున్న ప్రభుత్వం ...**

**తెలుగు వెలుగు ప్రతినిధి, హైదరాబాద్:** రీజనల్ రింగ్ రోడ్‌తో హైదరాబాద్‌ను మరింతగా విస్తరించాలన్న ఆలోచనలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మరో ఆలోచన చేస్తోంది. ట్రిపుల్ ఆర్ చుట్టూ రీజినల్ రింగ్ రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించిన అంశాన్ని తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తోంది. కేంద్రమంత్రి ఆర్ఆర్ఆర్ చుట్టూ రీజినల్ రింగ్ రైల్వే లైన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించాలని ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు.రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో పాటు రీజినల్ రింగ్ రైల్ ప్రాజెక్టును సైతం చేపడితే ఒకే సమయంలో వేగంగా పనులు పూర్తవుతాయని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. రీజినల్ రింగు రోడ్డు, రీజినల్




రింగ్ రైలుతో తెలంగాణ రాష్ట్రం 60 శాతం పట్టణీకరణ జరుగుతుందని అది గేమ్ ఛేంజర్ అవుతుందని భావిస్తున్నారు. హైదరాబాద్ చుట్టూ 200 కిలోమీటర్ల పరిధిలో పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని అంచనా వేస్తున్నారు.రీజినల్ రింగ్ రైల్వే లైను ఏర్పాటైతే తెలంగాణకు ఆటోమొబైల్, ఈవీ వాహన తయారీ పరిశ్రమలు భారీగా వచ్చే అవకాశం ఉంది. ఈ మార్గంపై సర్వే చేపట్టాలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇప్పటికే ఆదేశించారని కిషన్ రెడ్డి చెబుతున్నారు. , డీపీఆర్ రూపకల్పనతో పాటు స్థల నిర్ధారణ తుది సర్వే చేయడానికి రైల్వే శాఖ 13.95 కోట్లను కేటాయించింది. మొత్తం 340 కిలోమీటర్ల మేర నిర్మాణం జరుపుకుంటున్న ఆర్ఆర్ఆర్ పరిసరాల్లో భూముల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. ఇక ఇప్పుడు ట్రిపుల్ ఆర్ చుట్టూ రీజినల్ రైల్ ప్రాజెక్టు ప్రతిపాదనతో రియల్ ఎస్టేట్ మంరింతగా పుంజుకుంటుందని రియాల్టీ రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





**తెలుగు వెలుగు,సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి నియోజకవర్గంలోని సంగారెడ్డి పట్టణం, కొండాపూర్, కంది మండలాలకు చెందిన 85 సీఎంఆర్ఎఫ్ చెక్కులు వాటి విలువ 2849500... లబ్దిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. సీఎంఆర్ఎఫ్ రావడానికి కృషి చేసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ లబ్దిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, పాండు మండల పార్టీ అధ్యక్షులు విఠల్, మధుసూదన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంకు వివాహ శుభలేఖ అందించిన ఎమ్మెల్యే కుటుంబం



**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో:** వచ్చే నెల 8 న హైదరాబాద్ జూబ్లీహిల్స్ జె ఆర్ సి కన్వెన్షన్ విష్పర్ వ్యాలీలో అతిరథ మహారధుల రాక మధ్య అత్యంత వైభవంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల కుమారుడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి సుమేఘరెడ్డి వివాహం జరుగనుంది.ఈ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు, కుమారుడు, కుమార్తె నల్లమిల్లి మనోజ్ రెడ్డి, డాక్టర్ నల్లమిల్లి సనాతని, తల్లి సత్యవతి ఉండవల్లి ముఖ్యమంత్రి నివాసంలో నారా చంద్రబాబు నాయుడుని వివాహానికి ఆహ్వానిస్తూ వివాహ శుభలేఖ అందజేయడం జరిగింది.

## మండల బిజెపి అధ్యక్షుడు చేతుల మీదుగా తెలుగు వెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ



**తెలుగు వెలుగు న్యూస్, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో తెలుగు వెలుగు న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. తెలుగు వెలుగు క్యాలెండర్ మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత్రికేయ రంగంలో తనదైన వార్తలను ముద్రిస్తూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంలో తెలుగు వెలుగు కృషి మరువలేనిదని అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల ఓబీసి అధ్యక్షుడు బండల శ్రావణ్ కుమార్.. బిజెపి నాయకులు కృష్ణ..సుధాకర్.. బుడల కృష్ణ..సాయిలు..రాజు..సురేష్..ప్రవీణ్ పాత్రికేయులు సంతోష్, సర్వేశ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మందుల అమ్ముతున్న ఒకరిపై కేసు నమోదు

**టేకుమట్ల,జనవరి 27(తెలుగు వెలుగు):** టేకుమట్ల మండలం మందలోరీ పల్లి గ్రామంలో 26 జనవరి 2025 సాయంత్రం 6 గంటల ప్రాంతంలో రైతన్న క్రాప్ కేర్ అనే కంపెనీకి చెందిన సేల్స్ పర్సన్ బొంగు శ్రీలత వైఫ్ ఆఫ్ శ్రీను రెసిడెంట్ ఆఫ్ చిట్యాల ఆఫ్ నల్గొండ డిస్ట్రిక్ట్ అరుణమే నీమ్ ఆయిల్ బయో ప్రోడక్ట్ అని మిర్చి పంటకు ఈ మందు వాడినట్లయితే క్రిమి కీటకాలు నశిస్తాయి అని చెప్పి ప్రజలకు మోసం చేసి నకిలీ మందులు అమ్మడానికి ప్రయత్నించగా ఈ విషయం తెలిసిన టేకుమట్ల అగ్రికల్చర్ ఆఫీసర్ మెరుగు కళ్యాణి ఫిర్యాదు మేరకు సదరు మహిళపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టేకుమట్ల ఎస్సై సుధాకర్ తెలిపినారు

## త్వరలోనే స్మశాన వాటిక నిర్మాణం ఎమ్మెల్యే కృష్ణారావు



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి/కూకట్పల్లి:** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో హస్మత్ పెట్ లోని శ్మశాన వాటిక ఓల్డ్ బోయినపల్లి డివిజన్ లో పలు శ్మశాన వాటిక లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది శ్మశాన వాటిక లో కొత్త బోర్లు, మంచి నీటి సదుపాయము , వాటర్ ట్యాంకులు, కాంపౌండ్ వాల్స్, స్ట్రీట్ లైట్లు మరియు రోడ్లు, ఆర్చ్, బర్నింగ్ ఫ్లాట్ ఫామ్, టాయిలెట్స్ తదితర సమస్యలు పై స్థానికులు కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ ఉన్నప్పుడు అన్ని శ్మశాన వాటిక టెండర్లు మంజూరు చేయడం జరిగింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం దాటిన ఈ టెండర్లకు పనులు జరగలేదు అని కావున స్మశాన వాటికలు పలు సమస్యలు వీలైనంత త్వరలో ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్ భాయ్ డివిజన్ జనరల్ సెక్రెటరీ మేకల హరినాథ్, సయ్యద్ ఎజాజ్ భాయ్, రాజు భాయ్, జంగయ్య, నర్సింగ్ రావు, బాలరాజు, పిట్ల కదిరి, మట్టి శీను, రాజు గౌడ్, అశోక్, గుడి రాజు, సత్తన్న, నాగేష్, శివ అరుణ్ శ్రీనివాస్ రెడ్డి , నాయకులు పాల్గొన్నారు

## గుండు శ్రీనివాస్ జ్ఞాపకార్థంలో భాగంగా క్రికెట్ టోర్నమెంట్స్



**తెలుగు - వెలుగు,సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** గుండు శ్రీనివాస్ జ్ఞాపకార్థం ఆరో వార్డు శ్రీకృష్ణ నగర్ కాలనీలో కౌన్సిలర్ గుండు రవికుమార్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఈ టోర్నమెంట్లో ఆరు టీములు పాల్గొనగా ఫైనల్ యూఎస్ టీం కుమార్ టీం తలపడ్డాయి ఫైనల్ మ్యాచ్ వరాహరిగా సాగగా ఉద్దెర సంఘం టీం పదవులలో 142 కొట్టగా యూఎస్ టీం 138 రన్స్ చేసి నాలుగు రన్స్ తేడాతో ఓడిపోవడం జరిగింది దీంతో ఉద్దీర సంఘం టీం విజేతగా నిలిచింది బహుమతుల ప్రధానానికి ముఖ్య అతిథులుగా సి డి సి చైర్మన్ గడిల్ల రామ్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ మండల అధ్యక్షుడు సిద్ధన్న వార్డు కౌన్సిలర్ గుండు రవి వార్డు ప్రజలు ఆనంద్ కొత్త రమేష్ చాకలి శ్రీనివాస్ మధుసూదన్ కాలనీ యువకులు పాల్గొన్నారు పెద్దలు మాట్లాడుతూ క్రీడలు యువత మానసికల్లాసానికి దోహదపడతాయని శరీరకంగా పుష్టిగా ఉంటారని మన జీవితంలో క్రీడలు ప్రత్యేక పాత్ర వహిస్తాయని అన్నారు.ఉత్తమ బ్యాట్స్మెన్ అవార్డు బన్నీ సాధించారు.

## క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన బండి రమేష్





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి:** కూకట్పల్లి హౌసింగ్ బోర్డులో జరిగిన తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట్ ఉత్సవాలు ఘనంగా ముగిసాయి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వాలీబాల్ జట్టులతో ఆర్మీ కి చెందిన క్రీడాకారుల సైతం ఈ పోటీల్లో పాల్గొన్నారు మూడు రోజులపాటు హెూరాహెూరీగా జరిగిన ఈ పోటీల్లో వైజాగ్ కి చెందిన జట్టు ప్రథమ బహుమతిని పొందింది కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై క్రీడాకారులకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయన్నారు తెలంగాణ ప్రభుత్వం విద్య తర్వాత క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి ఆటల పోటీలు జరగాలని ఆకాంక్షించారు.

## రిటైర్డ్ లెక్చరర్ వాకా పేరిరెడ్డి మృతి పట్ల సంతాపం



**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో:** అనపర్తి జిబిఆర్ డిగ్రీ కళాశాలలో కామర్స్ అధ్యాపకునిగా విశేషమైన సేవలందించి 2008లో పదవీ విరమణ పొందిన వాకా పేరిరెడ్డి(75) బెంగళూరులో గుండెపోటుతో ఈనెల 24న ఆకస్మికంగా మృతి చెందారు. ఆయనకు భార్య కరుణ, కుమారుడు కోడలు కృష్ణ చైతన్య మైథిలి, కుమార్తె అల్లుడు శిల్ప విజయ్ కుమార్ ఉండగా వీరు బెంగుళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగులు. సోమవారం జిబిఆర్ కళాశాల ఆవరణలో పేరిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి(కొండబాబు), గొలుగూరి రామారెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్స్ బి రత్నారెడ్డి, గొలుగూరి జగన్నాథరెడ్డి, ఎస్ వి గంగరాజు, మల్లిడి ఉమా వెంకటరెడ్డి, మల్లిడి రామారెడ్డి, డిగ్రీ, ఇంటర్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎన్ పెద్ద అబ్బాయి రెడ్డి, పి.ఆర్.ఎల్ స్వామి తదితరులు ఉన్నారు.

## పెద్దాడలో గ్రామాభివృద్ధి ప్రణాళికల గ్రామసభ




**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో:** అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం పెద్దాడలో సర్పంచ్ డోకుబుర్ర మీనాక్షి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. సోమవారం నిర్వహించిన గ్రామ సభలో వచ్చే ఏడాది చేపట్టే పనుల ప్రణాళిక, ఆదాయ ఖర్చులు, ఎన్ఆర్ఈజీఎస్ గ్రాంట్లు పై చర్చించడం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈఓఆర్డి ఎమ్ ఎస్ ఎన్ రెడ్డి పారిశుధ్య నిర్వహణలో ప్రజా భాగస్వామ్యం ఉండాలని, చెత్త నుండి సంపద కేంద్రం పూర్తిగా నిర్వహించాలని అన్నారు. గ్రామంలోని మహిళలు తడి పొడి చెత్త వేరుగా విడదీసి పంచాయతీ ఇస్తున్న బుట్టల్లో వేయాలని దాంతో వర్మి కంపోస్ట్ తయారీ, ప్లాస్టిక్ రీసైక్లింగ్ కొరకు అమ్మకం ద్వారా గ్రామ పంచాయతీకి ఆదాయం చేకూరుతుందని అంతేకాక చెత్త సమస్యకు పూర్తి పరిష్కారం లభిస్తుందని ఇవోఆర్డి ఎమ్ఎస్ఎన్ రెడ్డి సూచించారు. అనంతరం సభలో డస్ట్ బిన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీను, వీరభద్రం, కాశీ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు పదవులు

**• లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు చాంద్ పాషా,కార్యదర్శిగా షేక్ బషీర్, ఉపాధ్యక్షులుగా షేక్ సమీర్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జనవరి 27(తెలుగు వెలుగు):** తెలంగాణ రాష్ట్ర ముస్లిం హక్కుల పోరాట సమితి స్టేట్ ఆర్గనైజర్ మహమ్మద్ రియాజ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖలీల్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కార్యాలయంలో ముస్లిం హక్కుల పోరాట సమితిలో ముస్లిం సోదరులు చేరడం జరిగింది. వీరికి పదవులను సైతం కట్టబెట్టారు. లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు చాంద్ పాషా, కార్యదర్శి షేక్ బషీర్, ఉపాధ్యక్షులు షేక్ సమీర్ లను నియమించి ముస్లిం కండువాలు కప్పి నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముస్లిం హక్కుల పోరాట సమితి స్టేట్ ఆర్గనైజర్ మహమ్మద్ రియాజ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖలీల్ లు మాట్లాడుతూ ముస్లిం హక్కుల పోరాట సమితిని జిల్లా కేంద్రంలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ముస్లిం సోదరుల చేరిక కార్యక్రమం చేపట్టడం జరిగిందని వివరించారు. ముస్లింల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి చొరవ చూపాలని కోరారు. రాజకీయాల్లో కూడా ముస్లింలకు ప్రత్యేక స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ముస్లింలు ఆర్థికంగా ఎదిగేందుకు రుణాలు ఇవ్వాలని పేర్కొన్నారు. తెలంగాణలోని గతంలో సీనియర్ మంత్రిగా పనిచేసిన షబ్బీర్ అలీకి ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఆయనకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. తదితరులు పాల్గొన్నారు.





## అంతరిక్ష పరిశోధనలో సెంచరీ కొట్టనున్న ఇస్రో

**శ్రీహరికోట:** శ్రీహరికోట వేదికగా ఈనెల 29న ప్రయోగించునుంది భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఆరు దశాబ్దాలుగా ఆకాశమే హద్దుగా దూసుకుపోతోంది. ఎంతో మంది మహామహుల కృషి ఫలితంగా 99 ప్రయోగాలను పూర్తిచేసి వందో ప్రయోగాన్ని నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో.. శ్రీహరికోట రాకెట్ కేంద్రం ఈనెల 29న ప్రయోగించబోయే జి ఎస్ ఎల్ వి. ఎఫ్ 15 ప్రయోగంతో సెంచరీ పూర్తిచేయడానికి ఉవ్విళ్లూరుతోంది. ఈ ప్రయోగంతో ఇస్రో సొంతంగా 100 ప్రయోగాలను పూర్తిచేసిన జాబితాలో చేరనుంది.

## వీర్రాఘవ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన "సత్తి దంపతులు"



**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో:** కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం కార్యదర్శి నల్లమిల్లి వీర్రాఘవరెడ్డి తండ్రి సత్యనారాయణరెడ్డి ఇటీవల మృతి చెందారు. సత్యనారాయణ రెడ్డి స్వగ్రామం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం ఊబలంకలో సోమవారం ఆయన కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పరామర్శించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అమరావతి మెట్రో ఎండి ఎన్ పి రామకృష్ణారెడ్డి, క్లాస్-1 కాంట్రాక్టర్ నల్లమిల్లి సూర్యనారాయణ రెడ్డి, నల్లమిల్లి ఈశ్వర్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి. క్లాస్-1 కాంట్రాక్టర్ శ్రీనివాసరెడ్డి, నల్లమిల్లి నాగచంద్రారెడ్డి చిన్నాన నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి.

## మడికొండ డంపు యార్డును తరలించాలని స్థానికుల ధర్నా

**హనుమకొండ,జనవరి 27(తెలుగు వెలుగు):** హనుమకొండ జిల్లా కేంద్రంలోని మడికొండ డంపింగ్ యార్డు వెంటనే ఇక్కడి నుంచి మరోచోటకు తరలించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ప్రజలు కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డంపింగ్యార్డులో చెత్తను రీసైకిల్ చేయకుండా నిప్పు పెట్టడం వల్ల పొగ, భరించలేని దుర్గంధంతో శ్వాసకోశ వ్యాధులకు గురవుతున్నామన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నామని వాపోయారు.

## నిస్వార్థ ప్రజా నాయకుడు సింగిరెడ్డి పద్మారెడ్డి

**మేడ్చల్ మల్కాజ్గిరి,జనవరి 27(తెలుగు వెలుగు):** నిస్వార్థ ప్రజా నాయకుడు ఐదవ డివిజన్ మాజీ కార్పొరే టర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి,నిరంతర ప్రజా సేవకుడు.. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి అని డివిజన్ ప్రజలు కొనియాడారు. డివిజన్ ప్రజలకు అత్యుత్తమ సేవలు అందిస్తూ ఐదు సంవత్సరాలు విజయవంతంగా పూర్తిచేసిన సందర్భంగా కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డికి డివిజన్ ప్రజలు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## ఖనిలో ఘనంగా తాజోద్దిన్ బాబా వేడుకలు..!

**గోదావరిఖని,జనవరి 27(తెలుగు వెలుగు):** హజ్రత్ తాజొద్దీన్ బాబా జన్మదిన వేడుకలు గత 32 సంవత్సరాలుగా కీర్తిశేషులు నారదాసు సురేందర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తారు. సోమవారం తనయుడు నారదాసు సతీష్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గోదావరిఖని 46వ డివిజన్ కాకతీయనగర్ తాజోద్దీన్ బాబా 164వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోదావరిఖని చౌరస్తా వద్ద భక్తులతో కలిసి చందల్ ఊరేగింపు ప్రారంభించారు. అనేక జిల్లాల నుంచి వచ్చిన భక్తులు నృత్యాలతో నగరంలో ఘనంగా ఊరేగించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్





**తెలుగు వెలుగు,సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా, పట్టణ పద్మశాలి సంఘం నూతనంగా రూపొందించిన క్యాలెండర్ ఆవిష్కరణ మహోత్సవం ఆ సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ హాజరై క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ముఖ్య అతిథులను పద్మశాలి సంఘం నేతలు సన్మానించారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ.... పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మీలో ఒకడిగా మీతో ఉంటూ పరిష్కారానికి చేస్తా... జిల్లా పద్మశాలి సంఘ భవన నిర్మాణానికి నా పూర్తి మద్దతు ఉంటుంది... నా గెలుపులో కృషిచేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు..దేశంలో ప్రత్యేకమైన, గొప్ప వృత్తి నైపుణ్యాన్ని కలిగిన ఘనత కేవలం పద్మశాలీకే ఉంది. ఐక్యమత్యంగా అన్ని కార్యక్రమాలు విజయవంతం చేయడానికి నా వంతుగా పూర్తి మద్దతు ఉంటుంది. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం యువజన అధ్యక్షులు గందిమల్లె రాజు, రాష్ట్ర పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సీత వైద్యం కిషోర్, పద్మశాలి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లేశం, పద్మశాలి సంఘం అసోసియేట్ అధ్యక్షులు గడ్డం జనార్ధన్, జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు నర్సింలు, జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు సత్యం, ప్రధాన కార్యదర్శి నారాయణ, పద్మశాలి సంఘం సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## రామకృష్ణ వీధిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...




**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి:** వివేకానంద నగర్ డివిజన్ లో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జె పురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఘన స్వాతంత్ర వేడుకలకు ముఖ్య అతిథులు కూకట్పల్లి సీఐ టీ ముత్తు ఎస్సైలు రామకృష్ణ దీక్షిత హాజరై అధ్యక్షులు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సీఐ టీ ముత్తు జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. సిఐ మమాట్లాడుతూ కాలనీలో కలిసి మెలిసి ఈ విధంగా కార్యక్రమాలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని కమిటీ సభ్యులను అభినందించారు. అధ్యక్షులు జె పురందరరెడ్డి మాట్లాడుతూ విస్డం స్కూలు యజమాన్యానికి టీచర్స్ కు స్కూలు పిల్లలకు కాలనీవాసులకు వెల్ఫేర్ కమిటీ సభ్యులకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు అధికారులకు విస్డం స్కూల్ పిల్లలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సిఐ ముత్తు పిల్లలకు చాక్లెట్లు బిస్కెట్లు స్వీట్లు ఇచ్చి స్కూలు పిల్లలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులకు స్కూలు టీచర్స్ కు అధ్యక్షులు శాలువలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చంగల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి జి ప్రసాద్ సూర్యనారాయణ సుధాకర్ టైగర్ పురుషోత్తం కిషోర్ వెంకటేశ్వరరావు లక్ష్మీనారాయణ శ్రీనివాసరావు రవి కిరణ్ కృష్ణమూర్తి గ్రానైట్ సూర్యనారాయణ జలంధర్ రెడ్డి నరేందర్ రెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో అదనపు కలెక్టర్ రాత్రి నిద్ర

- విద్యార్థులతో కలిసి భోజనం చేసి నిద్రించిన అదనపు కలెక్టర్ చంద్రశేఖర్.
- కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, పాఠశాల రికార్డులను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్.
- శానిటేషన్ పై దృష్టి సారించాలని సిబ్బందికి సూచన.





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సోమవారం రాత్రి సదాశివపేట మండల కేంద్రంలోని బీసీ బాలుర గురుకుల పాఠశాలలో రాత్రి నిద్ర చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సంక్షేమ గురుకుల పాఠశాలలోని వంటగదిని, డైనింగ్ హాల్ ను, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. పాఠశాలలో పరిశుభ్రత ఇతర సానిటేషన్ పనులపై దృష్టి సారించాలని సిబ్బందికి ఆదేశించారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యతతో కూడిన కృషికరమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసిన అదనపు కలెక్టర్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో మూడో తరగతి నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు . సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థులు నిర్ణీత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని లక్ష సాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్, వార్డెన్ కవిత పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల విలువలను కాపాడండి

- బోర్ల వద్ద జర్నలిస్టుల పేర్లు చెప్పే వారిపై చర్యలు తీసుకోవాలి
- వత్తాసు పలుకుతున్న రెవిన్యూ సిబ్బందిపై ద్రుష్టి పెట్టండి
- తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన కూకట్పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు
- మా దృష్టికి వస్తే కేసులు నమోదు చేస్తాం: తహసీల్దార్ స్వామి



**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి:** జర్నలిస్టుల విలువలు దిగజార్చే విధంగా వ్యవహారిస్తున్న వారి పట్ల చర్యలు తీసుకోవాలని కూకట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధి బృందం మండల తహసీల్దార్ కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం కేపీహెచ్బీ కాలనీలోని మండల తహసిల్దార్ స్వామి నాయక్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులు మాట్లాడుతూ బోర్లు వేసే దగ్గర కొందరు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. జర్నలిస్టుల పేరుతో సామాన్యులను బెదిరించడమే కాకుండా ఉన్నతాధికారులకు కూడా ఫోన్లు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిసింది. ఇది సరైన చర్యలు కావనివారు ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల పేరు చెప్పుకొని బెదిరింపులకు పాల్పడుతున్న వారికి కొందరు రెవెన్యూ సిబ్బంది కూడా వత్తాసు పలుకుతున్నారని ఫిర్యాదు చేశారు. సామాన్యులను ఇబ్బందుల గురిచేయడంలో జర్నలిస్టుల ముసుగులో ఉన్నవారికి వత్తాసు పలుకుతున్న రెవిన్యూ సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నానాటికి దిగజారిపోతున్న జర్నలిస్టుల విలువలను కాపాడటంలో మండల మేజిస్ట్రేట్ గా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అడ్డదిడ్డంగా ఫోన్లు చేస్తూ ఇబ్బందుల గురి చేస్తున్న వారిపై కూడా కేసులు నమోదు చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన తహసిల్దార్ స్వామి నాయక్ జర్నలిస్టుల సంఘాలు తీసుకుని నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కొందరు చేస్తున్న తప్పుడు పనుల తో నిజమైన జర్నలిస్టులకు విలువ లేకుండా పోతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. జర్నలిస్టులు అందరు కలిసి తీసుకున్న నిర్ణయం మంచి పరిణామాలకు దారి తీస్తుందన్నారు. అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నటువంటి తమ సిబ్బంది పై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, సంఘం రాష్ట్ర నాయకులు దయసాగర్, నిమ్మల శ్రీనివాస్, కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎం ఏ కరీం, జర్నలిస్టుల సంఘం నాయకులు లక్ష్మణ్, దామోదర్ రెడ్డి, మాణిక్య రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గంగరాజు, చంద్ర, సదా మహేష్, నాగరాజు, హరిబాబు, సాగర్ రెడ్డి, హరి, పవన్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ బోధనకు పురస్కారం

### - దక్షిణ భారతదేశ వైజ్ఞానిక ప్రదర్శనలో ఉపాధ్యాయుల బృందంలో మురళీకృష్ణకు మొదటి బహుమతి







**తెలుగు వెలుగు, పెబ్బేర్:** విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు వినూత్న బోధన పద్ధతులలో కృషి చేస్తున్న ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయులను దక్షిణ భారతదేశ వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్ర పురస్కారాలు వరించాయి ఉత్తమ ఫలితాల సాధనలో అంకితభావంతో కృషి చేస్తూ ప్రశంసలు అందుకున్నారు దక్షిణ భారతదేశ వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమ పురస్కారం అందుకున్న ఉపాధ్యాయుడు మురళి కృష్ణ పై ప్రత్యేక కథనం ఈనెల 21వ తేదీ నుండి 25వ తేదీ వరకు పుదుచ్చేరి నందు జరిగిన దక్షిణ భారతదేశ వైజ్ఞానిక ప్రదర్శన ఆరు రాష్ట్రాల విద్యార్థి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మురళి కృష్ణ "వెదురుతో వివిధ రకాలైన బొమ్మలను తయారు చేసి వాటిని తరగతి గదిలో ఏ విధంగా ఉపయోగించి మెరుగైన ఫలితాలు సాధించవచ్చు" అనే అంశంపై ప్రాజెక్టు ప్రదర్శించారు. మురళి కృష్ణ "వెదురుతో వివిధ రకాలైన బొమ్మలను తయారు చేసి వాటిని తరగతి గదిలో ఏ విధంగా ఉపయోగించి మెరుగైన ఫలితాలు సాధించవచ్చు" అనే అంశంపై ప్రాజెక్టు ప్రదర్శించారు. మీరు తయారు చేసినటువంటి ప్రాజెక్టును ఎందరో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు విదేశీ ప్రముఖులు కూడా సందర్శించి ఎంతో అద్భుతంగా ఉందని వర్ణించారు. ఇందులో మురళీకృష్ణ తెలంగాణ ఉపాధ్యాయ బృందంలో మొదటి బహుమతి సాధించడంతోపాటు, తెలంగాణ ఉపాధ్యాయ ట్రోఫీని కూడా కైవసం చేసుకున్నారు. శనివారం నాడు పుదుచ్చేరిలో జరిగినటువంటి ముగింపు సమావేశంలో విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ మరియు టెక్నాలజీ మ్యూజియం డైరెక్టర్ బెంగళూరు శ్రీ సారో భాస్కరన్, వీరితోపాటు డైరెక్టర్ మరియు అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ,పుదుచ్చేరి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మురళి కృష్ణ వారికి బహుమతులు అందించారు. నగదు బహుమతి కూడా వీరికి లభించింది. ఈ ఘనత సాధించిన మురళి కృష్ణ యాపర్లకే కాక తెలంగాణకే గర్వకారణమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హుస్సేన్ యాదవ్ మరియు భాగ్యలక్ష్మి తెలిపారు. నిన్న జరిగిన జిల్లా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకలలో అంగన్వాడీ టీచర్ సౌందర్య జిల్లా ఉత్తమ అంగన్వాడీ టీచర్గా ఎంపిక కావడంతో వారిని కూడా పాఠశాల ఆవరణలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అల్లేరాని మరియు ఆయాలు కూడా పాల్గొన్నారు. ఈ ఘనత సాధించినందుకు జిల్లా విద్యాధికారి అబ్దుల్ గాని మండల విద్యాధికారి జయరాములు మహానంది డిఎస్ఎస్ శ్రీనివాసులు కాంప్లెక్స్ చైర్మన్ మరియు ఉపాధ్యాయ బంధం అభినందనలు తెలిపారు.



# విజయానికి.. లక్ష్యమే ముఖ్యం..

**• మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అంగళకుర్తి విద్యాసాగర్ • చదువు ఉంటే ఆస్తి ఉన్నట్లే • సింగరేణి కంపెనీ చైర్మన్ బలరాం • చదువు ఉంటే ఆ కుటుంబములో సంతోషాలే • సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ • ఆత్మహత్యలు వద్దు.. చదువే ముద్దు**

**• సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశంకర్**






**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 27(తెలుగు వెలుగు):** విద్యార్థులు తమ ఎంచుకున్న లక్ష్యాలను అధిగమిస్తూ ముందుకు పోతే బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అంగళకుర్తి విద్యాసాగర్ పేర్కొన్నారు. సోమవారం కొత్తగూడెం క్లబ్బులో ఏర్పాటుచేసిన "విద్యార్థులు ఉన్నత భవిష్యత్తు" సెమినార్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథి ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని అన్నారు. విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ముందుకు పోవాలని తెలిపారు. పరీక్షల సమయంలో ఎటువంటి ఒత్తిళ్లకు గురికాకుండా ప్రశాంతంగా రాసే విధంగా ప్రణాళిక ముందుగానే రూపొందించుకోవాలని పేర్కొన్నారు. కారణంగా మంచి ఫలితాలు లభిస్తాయన్నారు. ఎంత కష్టమైనా చదువును కొనసాగించాలని ఆ చదువు ఉంటే ఆస్తి ఉన్నట్లేనని ఈ విషయాన్ని ప్రతి విద్యార్థి గమనించి లక్ష్యాలను సాధించాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు న్యూస్ పేపర్లను చదివి విజ్ఞానాన్ని మరింత పెంచుకోవాలి అన్నారు. ఐఏఎస్ ఐపీఎస్ లు కావాలనుకునే వారంతా బాగా కష్టపడాలన్నారు. ఎంతోమంది పరీక్షలు రాస్తే కొందరు మాత్రమే ఐఏఎస్ ఐపీఎస్ విభాగాల్లో విజయాలు సాధిస్తారని అన్నారు. మనం ఏదైతే గోల్ ను ఎంచుకున్నామో ఆగోల్ ను రీచ్ అయ్యేవిధంగా శ్రమించాలన్నారు. విద్యార్థులకు ఎంతసేపు మంచి ఆలోచనలే రావాలా తప్ప చెడు ఆలోచనలు రాకూడదన్నారు. విద్యార్థులంతా బంగారు భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని విద్యాసాగర్ పేర్కొన్నారు. **ఇష్టపడి చదవండి...** ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం అన్నారు. తాను చిన్నతనంలో చదువుకోవడానికి ఎంతో కష్టపడడం జరిగిందని అయినప్పటికీ చదువును మధ్యలో ఆపకుండా ముందుకు సాగడం జరిగిందని ఈ సందర్భంగా వివరించారు. చదువు ఉంటేనే సమాజం గుర్తిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో వారి పిల్లలను చదివిస్తుంటారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా చదువుల్లో రాణిస్తే వారిలో సంతోషం అంతా ఇంత ఉండదని పేర్కొన్నారు. తల్లిదండ్రుల కలలను పిల్లలు నిజం చేసి వారిని సంతోషపరచాలని సూచించారు. చదువు వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని అనేకమందికి సేవలు కూడా చేయవచ్చు అన్నారు. విద్యార్థులు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఎటువంటి ఆత్మహత్యలు చేసుకోకుండా ముందుకు వెళ్లి లక్ష్యాలను సాధించాలని సూచించారు. **కష్టాలు ఉన్న చదువును కొనసాగించండి....** ఎన్ని కష్టాలు ఉన్నా చదువులు మాత్రం కొనసాగించి విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ న్యూరో వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. విద్యార్థులకు ఎటువంటి కష్టనష్టాలు వచ్చినా తల్లిదండ్రులతో స్నేహితులతో తమ సమస్యలను పంచుకోవాలని పేర్కొన్నారు. సమస్యలతో పోరాడుతూ విద్యలో రాణిస్తే భవిష్యత్తుకు తిరుగుండదని మురళీకృష్ణ అన్నారు. **చదువు ఉంటే కుటుంబం సంతోషంగా ఉంటుంది...** చదివి ఉంటే ఆ కుటుంబం మొత్తం సంతోషంగా ఉంటుందని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ అన్నారు. విద్యార్థులకు ఎంతసేపు లక్ష్యంపైనే గురి ఉండాలని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని సూచించారు. చిన్న చిన్న విషయాలకు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం సరైన కాదన్నారు. తల్లిదండ్రుల కలలను నిజం చేసేందుకు విద్యార్థులు శ్రమించి విజయాలు సాధించాలని తెలిపారు. **ఆత్మహత్యలు వద్దు.. లక్ష్యాలే ముద్దు...** ఇటీవల కాలంలో కొంతమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటూ తల్లిదండ్రులకు బాధను మిగులుస్తున్నారని ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా విద్యార్థులు తమ ఎన్నుకున్న లక్షల పైనే దృష్టి పెట్టి ముందుకు పోవాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ అన్నారు. మనకు చదివే ఒక ఆయుధమని ఈ విషయాన్ని ప్రతి విద్యార్థి గమనించాలన్నారు. చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు సైతం విద్యార్థులు చేయాలన్నారు. ఇటు చదువు అటు సేవల వల్ల సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని విద్యార్థులకు కోటా శివశంకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జంగా శ్యామ్ చందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రాజేష్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పూర్ణ జీవన్ కుసుమ నవీన్ కుమార్ పట్టణ నాయకులు అబ్దుల్ రహేమాన్ మహిళ దుర్గ భవాని స్వరూప రాణి విద్యార్థులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కోట శివ శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సెమినార్ గ్రాండ్ గా విజయవంతం కావడం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించడం జరిగింది.

# ప్రభుత్వం గిరిజన హక్కులను కాపాడాలి

**• రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్**




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 27(తెలుగు వెలుగు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని గౌరవించి షెడ్యూల్ ఏరియా గిరిజన హక్కులను కాపాడాలని, టీఏసీ ట్రైబల్ అడ్వైజరీ కమిటీ కౌన్సిల్ ఏర్పాటు చేసి జిఓ 3 స్థానంలో కొత్త జీఓను తీసుకురావాలని తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ (టిజిటిటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో లోతువాగు ఎస్సార్ గార్డెన్స్ పంక్షన్ హాల్ భూక్య శంకర్ నాయక్ అధ్యక్షతన టిజిటిటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిజిటిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మాలోత్ రామారావు హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. జనవరి 26 రోజు భారత రాజ్యాంగ%శీ% అమలులోకి వచ్చిన రోజని రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవించి షెడ్యూల్ ఏరియా గిరిజన హక్కులను కాపాడాలని టీఏసీ ట్రైబల్ అడ్వైజరీ కమిటీ కౌన్సిల్ ఏర్పాటు చేసి జిఓ 3 స్థానంలో కొత్త జీఓ తీసుకురావాలని కోరారు. పదవి విరమణ వయసు పెంపు ఆలోచనను విరవించి 61 సంవత్సరాల నుండి 58 సంవత్సరాలకు కుదిస్తే బాగుంటుందని యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వానికి కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 604 మండలాలలకు గాను ఉన్న 44 ఏజెన్సీ మండలాలల గిరిజన హక్కులను భారత రాజ్యాంగానికి లోబడి షెడ్యూల్ 5, 6 ప్రకారం పరిరక్షించాలని కోరారు. 317 స్పౌజ్ బదిలీల విషయంలో అందరికి న్యాయం చేయాలని పేర్కొన్నారు. పిఆర్సి ని 45 శాతం ఫిట్మెంట్ తో వెంటనే ప్రకటించాలని కోరారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తెలిపారు. జిఓ 29 వలన ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు తీరని అన్యాయం జరిగిందని వెంటనే ఈ జిఓ ను రద్దు చేయాలని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని, 10 శాతం రిజర్వేషన్ అనేది ఓపెన్ కోటా నుండి తీసుకోవాలని కోరారు. అనంతరం తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీని ఎలక్షన్ కమిటీ సమక్షంలో ఏకగ్రీవంగా ఎంపిక జరిగేలా చేశారు. ఎలక్షన్ కమిటీ సభ్యులు బి. శంకర్ ,యన్. శోభన్, బి. బిచ్చ,మోహన్ లాల్, వి. జ్యోతి, హీరాలాల్ పర్యవేక్షణలో జరిగింది. **కమిటీ ఎన్నిక...** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులుగా వాంకుడోత్ రమేష్ బాబు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా భూక్య శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా గోల్డ్ వీరన్నను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి. హాతీరాం, యం. బిచ్చ,గౌరవ సలహాదారుడు బి. శంకర్,రాష్ట్ర నాయకులు శోభన్, బన్సీలాల్, బిచ్చా, హరి, బాలు, రమేష్, రామ్ సింగ్, వీరన్న, రవికుమార్, కిషన్, హీరాలాల్, పూల్సింగ్, నర్సింహారావు, లక్ష్మణ్, రామచందర్, గణేష్, సర్వన్, బాలాజీ, చందు, మంగిలాల్, రాంజీ, జంకిలాల్, కిషన్, రాము, రాజేష్, మోహన్ నాగేశ్వరరావు, భిక్కులాల్, భావసింగ్, తారాచంద్, రవికుమార్, మాలు, రవీందర్, కబిర్దాస్, గోపి, మాన్సింగ్, లచ్చు, గోపి, భిక్షం, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి: కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 27(తెలుగు వెలుగు):** ప్రజావాణి లో చేసే ఫిర్యాదులను వివిధ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), లక్ష్మీకిరణ్ (రెవిన్యూ), ఇతర ఉన్నత అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణి కి మొత్తం 298 దరఖాస్తులు రాగా ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగర పాలిక సంస్థకు 45, కరీంనగర్ రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి 18, కొత్తపెల్లి తహసీల్దార్ కార్యాలయానికి 13 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. **భూమి సేకరించాలి..** సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతి మండలంలో కనీసం 10 ఎకరాల భూమిని గుర్తించాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు) ఆదేశించారు. ఇందుకు దేవాదాయ శాఖ భూములను పరిగణనలోకి తీసుకోవాలని మండల అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి మీ లాగిన్ లో ఉన్న అన్ని దరఖాస్తులను పూర్తిస్థాయిలో ధ్రువీకరించి కలెక్టర్ కు పంపించాలని అదనపు కలెక్టర్ లక్ష్మికిరణ్.. మండలాధికారులను ఆదేశించారు.



## వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు తరపున 25,000/- రూపాయలు అందజేత...



**వీణవంక,జనవరి 27(తెలుగు వెలుగు):** వాసవి క్లబ్ వీణ వంకకు చెందిన పేద వాసవి క్లబ్ సభ్యుడు అయిత సత్యనారాయణ నిన్నటి రోజున స్వర్గస్తులైన సంధర్భంగా, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు పంపిన 25,000/- రూపాయలు వీరి మహాప్రస్థానానికి అందచేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో వాసవీయన్ తంగళ్ళపెళ్ళి రాజభాస్కర్ ఐపిసీ, రీజియన్ 2 రీజియన్ చైర్పర్సన్ వాసవీయన్ (L) అయిత రమాదేవి, జోన్ చైర్పర్సన్వాసవీయన్ శ్రీనివాసు,క్లబ్ సభ్యులు పాల్గొనినారు.

## మైనారిటీ గురుకులంలో అడ్మిషన్లు ప్రారంభం

**- ప్రిన్సిపాల్ బి.శ్రీపాల**



**నర్సంపేట,జనవరి 27(తెలుగు వెలుగు):** నర్సంపేటలోని మైనార్టీ బాలికల గురుకులంలో 2025 - 26 విద్య సంవత్స రానికి గాను ఐదో తరగతి మరియు ఇంటర్ ఎంపీసీ, బైపిసి గ్రూపుల యందు మైనారిటీ మరియు నాన్ మైనారిటీ విద్యార్థుల కు 18 -01-2025 తేది నుండి అడ్మిషన్లు ప్రారంభమైనవి ప్రవేశాల కొరకు www. Tgmreis telangana. cgg.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోగలరని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. శ్రీపాల తెలియజేశారు. వివరాల కొరకు సంప్రదించవలసినదిగా సెల్ నెంబర్ 7995057978 అని ఒక ప్రకటనలో తెలిపారు.

## ట్రాన్స్ఫార్మర్లో కాపర్ చోరీ



**బయ్యారం,జనవరి 27(తెలుగు వెలుగు):** మండలంలోని భీమ్లా తండా పంచాయతీ పరిధిలో రైతుల పంట పొలాలకు విద్యుత్తు లైను అమర్చే క్రమంలో ట్రాన్స్ఫార్మర్ ను విద్యుత్ అధికారులు గత రెండు రోజుల క్రితం తెచ్చి నిర్మాణ పనులు చేస్తుండగా, ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం చేసి దానిలో కాపర్ను చోరీ చేసినట్లు రైతులు తెలిపారు. దీనితో విద్యుత్ శాఖ కు 2 లక్షల రూపాయలు ఆర్థిక నష్టం చేకూరినట్లు సమాచారం. నోటి దగ్గర కు వచ్చిన పంటకు నీటి సౌకర్యం కల్పించేందుకు రైతులు చేసే ప్రయత్నం దొంగలు వల్ల నష్టం చేకూరిందనీ రైతులు వాపోయారు. మండల కేంద్రం లో గతంలో మోటార్ లోపలి కాపర్ దొంగిలించుకు పోయిన కేసు పెండింగ్లో ఉన్న దొంగలు ఎవరన్నది పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

## లక్ష డప్పులు, వెయ్యి గొంతులు కార్యక్రమానికి 10 డప్పులు అందజేసిన కార్పొరేటర్ విజయ శ్రీ-రజాలి

**హనుమకొండ,జనవరి 27(తెలుగు వెలుగు):** కాజీపేట 63వ డివిజన్ అంబేద్కర్ నగర్ లో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం లక్ష డప్పులు, వెయ్యి గొంతులు మాదిగ మహా జనుల వేదిక కార్యక్రమం సందర్భంగా చలో హైదరాబాదు ఫిబ్రవరి 7న జరగబోయే కార్యక్రమం సందర్భంగా 63వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి అంబేద్కర్ కాలనీ వాసులకు 10 డప్పులు ఈ కార్యక్రమానికి స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్, డివిజన్ నాయకులు, కుల సంఘం పెద్దలు, శంభుక మాదిగ కుల సంక్షేమ పొదుపు సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.






## 76వ గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించిన జన్ సేవా సంఘ్

**హైదరాబాద్,జనవరి 27(తెలుగు వెలుగు):** 76వ గణతంత్ర దినోత్సవాన్ని జన్ సేవా సంఘ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించినట్లు జన్ సేవా సంఘ్ ప్రధాన కార్యదర్శి రాజీవ్ చౌబే తెలిపారు. పాఠశాల విద్యార్థులతో కలిసి సంఘ్ అధ్యక్షుడు ఆర్.పి.సింగ్ జెండాను ఎగురవేయగా, ఉపాధ్యక్షుడు గోవింద్ తివారీ, కేంద్ర కమిటీకి చెందిన ఎస్.పి.సింగ్ హాజరయ్యారు. మొహమ్మద్ మునవ్వర్, సంఘ్ సీనియర్ సభ్యులు ఎల్ఎం. చౌదరి, సునీల్ శ్రీవాస్తవ, దినేష్ చందన్, మనోజ్ యాదవ్, నంద్ కిషోర్ చౌదరి, బిఎల్ శ్రీవాస్తవ, నితేష్ కుమార్, రాజేష్ కుమావత్, అనిల్ షెఖావత్, జితేందర్ యాదవ్ పాల్గొన్నారు.

## నగరపాలక ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్



**రామగుండం:జనవరి 27(తెలుగు వెలుగు):** రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో భాధ్యతలు స్వీకరించారు. రామగుండం కార్పొరేషన్ పాలకవర్గం కాలపరిమితి ముగిసినందున ప్రభుత్వం ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ ఎ సి) జె.అరుణ శ్రీ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ రాయలింగు, సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ శంకర్ రావు ఉన్నారు.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు

**తెలిపిన అనాథ హక్కుల అధ్యక్షులు బొక్క వెంకటయ్య**



**హైదరాబాద్,జనవరి 27(తెలుగు వెలుగు):** అనాథల భాంధవుడు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు కేంద్రం అత్యున్నత అవార్డు పద్మ శ్రీ కి ఎంపిక చేసిన సందర్భంగా ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపినట్లు అంజలీ తెలంగాణ అనాథ హక్కుల పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, అనాథ హక్కుల పోరాట వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క వెంకటయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అనాథల తరపున శుభాకాంక్షలు తెలపడం జరిగిందన్నారు. అనాథల సమస్యలుపై కూడా మాట్లాడినట్లు తెలిపారు.

## రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలి

**- న్యాయవాది జక్కుల వంశీకృష్ణ పిలుపు**



**హైదరాబాద్, జనవరి 27(తెలుగు వెలుగు):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తిరుమలగిరి వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో న్యాయవాది జక్కుల వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఎగురవేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని అందిం చిన రాజ్యాంగ నిర్మాతలకు ధన్యవాదాలు తెలిపారు. రాజ్యాంగం అందించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకికవాద మౌలిక విలువలను అనుసరిస్తూ, స్ఫూర్తిని కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ ప్రతినబూనాలని పిలుపునిచ్చారు.

## స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో వ్యాసరచన విజేతలకు బహుమతులు ప్రధానం





**కాప్రా,జనవరి 27(తెలుగు వెలుగు):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవాలు విస్తారంగా నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా శ్రీ మేధా హై స్కూల్ విద్యార్థులకు రాజ్యాంగం విశిష్టతపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. 8, 9 తరగతుల విద్యార్థులకు నిర్వహించడం వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు ప్రదాన కార్యక్రమం 27 1 2025 మధ్యాహ్నం రెండు గంటలకు శ్రీ మేధా హై స్కూల్ కమలానగర్ ఆవరణలో నిర్వహించడం జరిగింది. స్కూల్ ప్రిన్సిపల్ మాధవి గారు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అలవాటు చేయడం కోసం స్ఫూర్తి గ్రూపు బాగా పనిచేస్తుందని దానిలో భాగంగా వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందిస్తున్నారని వారికి అభినందనలు తెలియజేస్తామని చెప్పారు. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ ప్రశ్నించే దృక్పథం అలవాటు చేసుకోవాలని ఎవ్వరూ అనుకరణను పాటించకుండా శాస్త్రీయ దృక్పథంతో జీవించాలని కోరారు. విద్య మనోవికాసానికి ఎంతో దోహదపడుతుందని తద్వారా జీవితం అత్యున్నతంగా ముందుకు సాగుతుందని చెప్పారు. వ్యాసరచన పోటీలలో విజేతలకు శ్రీమతి శారద, జి శివరామకృష్ణ, గొడుగు యాదగిరిరావు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఎనిమిదో తరగతిలో మొదటి ప్రైజ్ మానస, రెండో ప్రైజ్ నవదీప్ మూడో ప్రైజ్ సుదీక్ష మరియు తొమ్మిదో తరగతి విజేతలు మొదటి ప్రైజ్ జ్ఞాన ప్రసూన, రెండో ప్రైజ్ అజామత్, మూడో ప్రైజు హాసాన్ సాధించడం జరిగింది. ప్రిన్సిపల్ మాధవి గారు ధన్యవాదాలు తెలియజేశారు. స్కూల్ విద్యార్థులు, అధ్యాపకులు స్ఫూర్తి గ్రూపు బాధ్యులు మరియు సభ్యులు భాగస్వా మ్యులు అయ్యారు.

## తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ మహిళ రాష్ట్ర కమిటీ సమావేశం





**హైదరాబాద్, జనవరి 27(తెలుగు వెలుగు):** కే మాధవి అధ్యక్షతన తార్నాక ఆఫీసులో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈ రోజున తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ మహిళ రాష్ట్ర విభాగం యొక్క ముఖ్య సమావేశం జరిగింది ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు ఏదైతే కోరుకుంటున్నారో తెలంగాణ అమరులు, తెలంగాణ కళాకారులు, వారి డిమాండ్స్ 250 గజాల స్థలంలో 4 గదులు ఇల్లు నిర్మించి ఇవ్వాలని అదేవిధంగా ప్రతి నెల 30,000 గౌరవ వేతనం (పెన్షన్), 20 లక్షల ఇన్సూరెన్స్ మంజూరు చేయాలని 50 శాతం సబ్సిడీతో వృత్తిపరంగా చేసుకోవడానికి రుణం ఇవ్వాలి, ప్రతి జిల్లాలో తెలంగాణ అమరుల జ్ఞాపకార్థం ఫంక్షన్ హాల్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ తో తెలంగాణ ఉద్యమకారులు పనిచేస్తుంది దానిలో భాగంగానే తెలంగాణ మహిళల ఉద్యమకారులు ఈరోజు రాష్ట్రం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తీర్మానించిన అంశాలు ఫిబ్రవరి 9 ఆదివారం నాడు యాదగిరిగుట్టలో పెద్ద ఎత్తున మహిళ శిక్షణ తరగతులు ఉన్నాయి దానికి ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కంచ ఐలయ్య, సూరపల్లి సుజాత, మహిళా ఉద్యమ నాయకులు మరియు అనేకమంది కవులు కళాకారులు మేధావులు కార్యక్రమంలో పాల్గొంటారు. శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సకోరుచున్నాము. ముఖ్యంగా మహిళా సంఘం యొక్క తెలంగాణ ఉద్యమకారుల మహిళా విభాగం మహిళా వేదిక ఐపిఓడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పెరక సునీత, తెలంగాణ ఉద్యమకారుల వేదిక మహిళా విభాగం ఉపాధ్యక్షులు లావణ్య, ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి, కోశాధికారి ధోనీ లక్ష్మి , అంజలి,వెంకటలక్ష్మి, ఇందిరక్క, పి అరుణ, రేణుక, జిల్లాల నుండి బాధ్యులు పాల్గొన్నారు %ఖజీూజ% రాష్ట్ర కమిటీ, తెలంగాణ ఉద్యమకారుల వేదిక, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన సమావేశం...

**పెద్దపల్లి,జనవరి 27(తెలుగు వెలుగు):** పెద్దపల్లి పట్టణం లో రోడ్ భద్రత మాసోత్సవల సందర్భంగా పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఐటిఐ కళాశాల విద్యార్థులకు పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాల న్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పొందే అవకాశం ఉంటుందని దీనివల్ల ఆ విద్యార్థులకు భవిష్యత్తులో ట్రాఫిక్ నిబంధనలు పాటించినట్లయితే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి ఇతర అధ్యపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి: పిఆర్ టీయు



**గోదావరిఖని,జనవరి 27(తెలుగు వెలుగు):** ఈ నెల25న కేంద్ర ఆర్థిక శాఖ గెజిట్ నెంబర్ 27 ద్వారా ఇచ్చిన ఏకికృత పెన్షన్ స్కీమ్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పి ఆర్ టి యు టి ఎస్ రామగుండం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాండ్ర ప్రేమ్ కుమార్, పర్లపెల్లి రఘుబాబులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రామగుండం తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఏకికృత పెన్షన్ పతకాన్ని వ్యతిరేకిస్తూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఉద్యోగ విరమణ అనంతరం జీవిత భద్రతలేని కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలని సంవత్సరాలుగా ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉద్యమాలు చేస్తుంటే కంటితుడుపు చర్యగా ఏకికృత పెన్షన్ పథకాన్ని తీసుకురావడం సరైన విధానం కాదన్నారు. సిపిఎస్ విధానం వలన ఉద్యోగులకు జరుగుతున్న నష్టాలను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం రాజస్థాన్, చత్తిష్ గడ్, జార?ంఢ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారని వారు పేర్కొన్నారు. తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టో లో పొందుపర్చినట్టుగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి 1980 రివైస్డ్ పెన్షన్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుంట రామన్న, మండల కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన తర్వాత మొదటి ప్రెస్‌మీట్ నిర్వహించిన మునిసిపల్ మేయర్ వై సునీల్ రావు..



**కరీంనగర్,జనవరి 27(తెలుగు వెలుగు):** కరీంనగర్ నగర అభివృద్ధి కేంద్ర నిధులు తెచ్చిన బండి సంజయ్ తోనే స్మార్ట్ సిటి సాధ్యమైంది.బిజెపి లో చేరిన నాటి నుండి బిఆర్ఎస్ నాయకులకు నిద్ర పట్టడం లేదు.బిఆర్ఎస్ నాయకులు చౌక బారు రాజకీయాలు చేస్తున్నారు అవినీతి చిట్టా విప్పుతానని వాళ్లకు నిద్ర పట్టడం లేదుకాంగ్రెస్, బిఆర్ఎస్, ఏంఐఎం వాళ్ళను కలుపుకుని రాజకీయ అనుభవం లేని వ్యక్తి నపై అవిశ్వాసం పెట్టలని చూస్తున్నాడు.స్పెషల్ ఆఫీసర్ కు విన్నపం 5 ఏళ్లలో నగర పాలక సంస్థలో జరిగిన అవినీతి పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.ఒక్క వ్యక్తి పైన 4 వేల దరఖాస్తులు వచ్చాయి అవినీతి ఎవరు చేశారని ప్రజలకు తెలుసు ఒక నాయకుడు 20 సంవత్సరాలుగా రా ఉన్న అంటాడు, చిల్లర రాజకీయాలు చేస్తాడు.నేను కరీంనగర్ లోనే పుట్టిన నా ఇల్లు కరీంనగర్ లోనే ఉందనీ లాగా నేను వలస రాలేదు నేనుఅతను టిడిపి పార్టీ మారి బిఆర్ఎస్ లోకి రాలేదా?నీ లాగా గండిపేటలో ఆదిత్య ఫామ్ హౌస్లు నాకు లేవుప్రతి ఊర్లో అతనికి అధిక సంఖ్యలో బినామీలు అన్నారు .రోజుకు లక్ష రూపాయల లాభంతో ఇసుక లారీలను హైద్రాబాద్ కు తరలించాడు.చిప్పలు కడిగిన గుణం నాకు లేదునా పైన ఏ విచారణకైనా నేను సిద్ధం మరి నువ్వు సిద్ధమా?కమిషన్ల కోసం కరీంనగర్ లో వేసిన రోడ్డు పైనే మళ్ళీ రోడ్లు వేసాడునవంబర్ ఎన్నికలలో నిస్వార్ధంగా బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేశాబినామీల వద్ద ఎన్ని వందల కోట్లు ఉన్నాయో స్పెషల్ ఆఫీసర్ బయటికి తీయాలి నీ పైన ఉన్న కేసులు ఎన్ని నాపై ఉన్న కేసుల ఎన్ని నాపై సోషల్ మీడియాలో అసత్యపు ప్రచారాలు చేస్తున్నారు.రాబోయే రోజుల్లో ఏ విచారణకైనా నేను సిద్ధం.గుట్టలు,భూములు ఇసుక క్యారీలను నేను మింగలేదురాబోయే రోజుల్లో బిజెపి పార్టీ ఏ పదవి ఇచ్చిన కరీంనగర్ కు సేవ చేస్త.అవినీతిపై విచారణ జరపాలని కలెక్టర్ కు రాతపూర్వకంగా ధరకాస్తు ఇవ్వబోతున్న.అసైన్డ్ భూమిని వారి పేరిట 15 కోట్లకు అమ్ముకున్న ఘనత తనది.రేకుర్తి భూములు అన్యాక్రాంతం అవుతుంటే నేను అక్షన్ తీసుకోవాలని కోరాను.మనేర్ రివర్ ఫ్రంట్ లో ఇప్పటికే అవినీతి జరిగిందికార్పొరేటర్లను నేను ఏనాడూ ప్రలోభ పెట్టలేదు.

## 2400 మె'వా'' విద్యుత్ ప్లాంట్ విస్తరణకు వ్యతిరేకం..

**● జీవించే హక్కుకే ప్రమాదకరం..! ● పర్యావరణ కాలుష్యం.. ప్రజల ప్రాణాలకే ముప్పు..! ప్రజాభిప్రాయ సేకరణను వ్యతిరేకించండి: పర్యావరణవేత్త ఉమామహేశ్వర్ పిలుపు..!**

**గోదావరిఖని,జనవరి 27(తెలుగు వెలుగు):**రామగుండం థర్మల్ పవర్ స్టేషన్ టిఎస్పిపి 4,000 మెగా వాట్స్ విస్తరణ రెండోదశ 3%ఞ% 800 మెగా వాట్ స్థాపన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు, మొఫెసీసీ వారిచే టర్మ్స్ అప్ రిఫరెన్స్ టి ఓ ఆర్ పొందారు. ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ ఇ ఎ సి చే ప్రతిపాదిత 2,400మెగా వాట్ విద్యుత్పత్తి విస్తరణకు పర్యావరణ అనుమతుల కోసం పెద్దపల్లి కలెక్టర్ ఆధ్వర్యంలో 28న ఎన్టిపిసిలో ప్రజలతో బహిరంగ పర్యావరణ ప్రభావిత ప్రజాభిప్రాయసేకరణకు పూనుకున్నారు. ఈ నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ, గోదావరి పరిరక్షణ సమితి, మానవ హక్కుల వేదిక, పర్యావరణవేత్త దహగామ ఉమామహేశ్వర్, పందిళ్ళ రంజిత్ కుమార్ సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతూ, రామగుండం ఎన్టిపిసి లో 4,200 మెగావాట్ విద్యుత్కేంద్రానికి కేవలం 13 కి.మీ. దూరంలో గోదావరి అవతలి మంచిర్యాల జిల్లా జైపూర్ లో, సింగరేణి 1,200 మెగా వాట్స్ థర్మల్ ప్లాంట్, ఈ పరిధిలోని మొత్తం 5,400మెగా వాట్ కు, ఇది అదనపు 2,400మె వా స్థాపిత సామర్థ్య ప్రతిపాదన, టీజెన్కో రామగుండంలో కొత్తగా 1,200 మెగా వాట్స్ , జైపూర్ లో మరో 1,200 మెగావాట్స్ సామర్థ్య విస్తరణకు ప్రతిపాదిస్తున్నారు. ప్రజాప్రయోజనం పేర, ఒక వేళ ప్రజామోదంతో ఈ పరిశ్రమల ప్రతిపాదనలన్నీ కార్యరూపానికి వస్తే కేవలం 13 కిలోమీటర్ల వ్యాసార్ధంలోని 706 చకిమీ ప్రాంతంలో విద్యుత్ పరిశ్రమ సామర్థ్యం ప్రపంచస్థాయిలోనే 10,200 మెగా వాట్స్ విద్యుత్పత్తితో పాటు అతిపెద్ద థర్మల్ కాలుష్య కేంద్రంగా మారే ప్రమాదం పొంచి ఉందని అన్నారు. రామగుండం ప్లాంట్ కు 9 కి.మీ దూరంలో బసంత్ నగర్ సిమెంట్స్ ఏటా కోటి టన్నుల సిమెంట్ పరిశ్రమ, 4 కి.మీ దూరంలోనే 1.3 మి.టన్నుల సామర్థ్యం గల ఆర్ ఎఫ్ సి ఎల్ భారీ రసాయన ఎరువుల పరిశ్రమలతో బాటుగా 15 కి.మీ పరిధిలో 7 ఓపెన్ కాస్ట్ బొగ్గు గనులు మరియు 16 భూగర్భ బొగ్గు గనులు ఉన్నాయి. బొగ్గు, విద్యుత్తు, సిమెంటు, ఎరువుల పరిశ్రమలన్నీ దేశాభివృద్ధి కోసం, స్థానికంగా రామగుండం, కమాన్పూర్, మంచిర్యాల మండలాల్లో సేకరించిన 90,000 ఎకరాల భూమిని ఇప్పుడున్న మార్కెట్ ధరలతో పోలిస్తే అత్యంత స్వల్ప పరిహారానికి రైతుల నుండి సేకరించారు. ఎన్టీపిసి రామగుండం నుండి 15 కి.మీ దూరంలో దాదాపు 3లక్షల పైచిలుకు కుటుంబాలలోని 12 లక్షల మంది ప్రజలందరు, ముఖ్యంగా 25వేల కుటుంబాలు తమ శాశ్వత జీవనాధార వ్యవసాయ భూ ఉపాధిని త్యాగం చేసిన రైతులకు, యువతకు భూసేకరణలో భూమి కోల్పోయినందుకు పరిహారంగా పట్టుమని 100ఉద్యోగాలు కూడా రాలేదని. ఇది పచ్చి నిజమన్నారు. లాభాపేక్షా వ్యామోహంతో రాజ్యాంగ విరుద్ధంగా ప్రజల పట్ల నిర్లక్ష్యంతో పర్యావరణ నియమాలను తుంగలో తొక్కివేసారు. 15 కిమీ. వ్యాసార్థంలో మిలియన్ పైచిలుకు స్థానికప్రజల జీవన నాణ్యతను హరించే, అధిక సాంద్ర హరితగృహ వాయు ఉద్గారాలతో విశృంఖలమైపోయే తీవ్రస్థాయి ఊపిరితిత్తులు, క్యాన్సర్లు, గుండె, మూత్రపిండాలు, న్యూరాలజీ, చర్మవ్యాధుల మరణాలకు, నిత్యజన జీవితంలో బర్డెన్ ఆఫ్ డిసీస్ పెచ్చరిల్లి అనేక రోగాలను ఆహ్వానించినట్లే. కాలుష్యకర ఉద్గారాల తీవ్రతతో సంభవించగల ప్రజారోగ్య ప్రమాదాలు శాస్త్రీయంగా తెలిసినప్పటికీ తాపవిద్యుత్పత్తిలో మూడింట రెండు వంతుల ఉపఉత్పత్తిగా జనించే భారీ మొత్తపు వృథాఉష్ణరాశితో పరిసరాలను మలమల మాడుస్తామని, దేశాభివృద్ధికోసం ఇక్కడి ప్రజలను మాడ్చివేయక తప్పదనే సత్యాన్ని స్పష్టంగా స్థానిక ప్రజలకు ప్రజాభిప్రాయ సేకరణలో చెప్పాలని అధికారులను కోరారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం,
28 జనవరి 2025


## ఉత్తమ ఉద్యోగికి ఘన సన్మానం



**చిట్యాల,జనవరి 27(తెలుగు వెలుగు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన పౌరసరఫరాల శాఖలో ఉద్యోగం చేస్తున్నటువంటి చిట్యాల సివిల్ సప్లై గోదాం ఇన్చార్జి గంగాధర్ రాజు గారికి ఉత్తమ సేవలకి ఉత్తమ ఉద్యోగిగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ , జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సమక్షంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ గారి చేతుల మీదుగా ప్రశంస పత్రం పొందిన సందర్భంగా చిట్యాల సివిల్ సప్లై గోదాం హమాలి సంఘం వారు సన్మానించడం జరిగింది హమాలి అధ్యక్షుడు సరిగొమ్ముల సురేష్, కార్మికులు కట్కూరి కుమార్,శిలపాక నాగరాజు, కట్కూరి శ్రీనివాస్, దాసరపు సృజన్ కుమార్, మొలుగురి ఐలయ్య, మధుకర్ పాల్గొన్నారు

## వేలేరులో రైతుల సంబరాలు.. రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం





**హనుమకొండ,జనవరి 27(తెలుగు వెలుగు):** వేలేరు మండల కేంద్రంలో సోమవారం స్టే?ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాలనుసారం రైతు భరోసా రైతుల ఖాతాలలో నగదు జమ చేసిన సందర్భంగా రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి స్విట్లు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పిన్నింటి తిరుపతి రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, గుండు రమేష్,వినయ్ రెడ్డి,వెంకట్ రెడ్డి, ముక్తీశ్వర్, మహిపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వీరన్న,శ్రీకాంత్ రెడ్డి, రాజులు పాల్గొన్నారు.

## 35 డివిజన్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన శివకుమార్, నేతలు



**హనుమకొండ, జనవరి 27(తెలుగు వెలుగు):**వరంగల్ 35 డివిజన్ సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులు రెడ్డి నగర్ కు చెందిన దీక్షిత్, శివనగర్ కు చెందిన రమాదేవి కు కొండా దంపతుల ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ను టీ-పిసిసి కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొత్తూరు రాజు 35వ డివిజన్ అధ్యక్షులు రేణు కుంట్ల శివకుమార్ అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి సిఐని ఘనంగా సన్మానించిన నాయి బ్రాహ్మణులు

**కోరుట్ల జనవరి 27(తెలుగు వెలుగు):** కేంద్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టా త్మక ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికైన మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పె క్టర్ నిరంజన్ రెడ్డిని మర్యాద పూ ర్వకంగా కలిసి ఘనంగా సన్మానిం చిన నాయి బ్రాహ్మణ సేవా సహకా ర సంఘం సభ్యులు ఈ కార్యక్ర మంలో అధ్యక్షులు ముత్యాల ర మేష్ పగడాల మహేష్ చిట్యాల సత్యనారాయణ పసునూరి ఆనం ద్ కొదురుపాక నడిపి ముత్తయ్య సమ్మెట గంగాధర్ రాచకొండ లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యతోనే సమాజ పురోభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...





**కరీంనగర్ జిల్లా,జనవరి 27(తెలుగు వెలుగు):** విద్యతోనే సమాజ పురోభివృద్ధి సాధ్యపడుతుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ అన్నారు. సోమవారం మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని ఇల్లంత కుంట మండల కేంద్రంలోగల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి పదవ తరగతి విద్యార్థినులకు అన్ అకాడమిక్ ఎడ్యుకేషన్ క్లాసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వ్యక్తిగత అభివృద్ధికి, సమాజ పురోభివృద్ధికి విద్యమాత్రమే మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. విద్యారంగంలో మహిళలకు సాధికారత లేకుంటే దేశం సమగ్ర అభివృద్ధిని సాధించబోదని ఆయన స్పష్టం చేశారు. అందుకే మహిళలు చదువుల్లో రాణించాలన్నారు. బాలికలు విద్యార్థినులకు విద్యతోపాటు జీవన నైపుణ్యాలు, సమస్యల పరిష్కార పద్ధతులు నేర్పించే ఈ ప్రత్యేక తరగతులు విద్యార్థినుల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విద్యార్థినులకు విద్యాబోధన చేసి సమర్థత, ఆత్మవిశ్వాసాన్ని ఎలా మెరుగుపరచుకోవాలో వివరించారు. సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రత్యేక విద్యా కార్యక్రమాలు కేవలం విద్యార్థినుల చదువుని మెరుగుపరచడమే కాకుండా, వారిలో సృజనాత్మకత, నిర్ణయాత్మక శక్తిని పెంచుతాయన్నారు. విద్యార్థినులు ప్రతి స్పందించిన తీరును చూసి కలెక్టర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మకాటిబ్ మారిఫుల్ ఖురాన్ శాఖ ద్వారా ఘనంగా జరిగిన జల్సా కార్యక్రమం..



**కరీంనగర్ టౌన్,జనవరి 27(తెలుగు వెలుగు):** పవిత్ర ఖురాన్ ప్రకారం, సంవత్సరానికి 6 ఆరు రోజులు జల్సా కార్యక్రమం నిర్వహించబడుతుంది, ఆ సుదీర్ఘ చర్చ యొక్క ప్రాముఖ్యత ఈ క్రమంలో ఆచరణలోకి వచ్చింది. అల్లాహ్ దయవల్ల, మీరు హజ్రత్, ఖాజా పురా?న్ ప్రార్థనలతో చాలా విజయం సాధించారు, మీరందరూ జల్సా వ్యవస్థ యొక్క విధులను పూర్తి చేసారు, సంతోషకరమైన అతిథులు, ముఫ్తీ తారిక్ జమీల్, అందరూ ఖన్నాజ్ మరియు వారితో పాటు ఖారీ మజార్ తన అద్భుతమైన శైలితో నాత్ కలాంను పాడి బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ఎంతో ఉల్లాసంగా దానిని విన్నారు, చివరికి అందులో మకాటిబ్ మారిఫుల్ ఖురాన్ యొక్క 15 కి పైగా శాఖలు ఉన్నాయి. అన్ని శాఖలు మరియు ప్రోగ్రాంలో 350 కి పైగా విలువైన బహుమతులు ఇవ్వబడ్డాయి. 450 కి పైగా విద్యార్థులు ఉన్నారు, మరియు గౌరవనీయులైన అతిథులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు చాలా ఆనందం వ్యక్తం చేశారు. ఖురాన్ అధ్యయనాలు మరియు బోధనలు పూర్తయినందుకు ముఫ్తీ ఖాజా గుఫ్రాన్ ఉద్దీన్‌కు అభినందనలు తెలిపారు, మకాటిబ్ మారిఫుల్ యొక్క గౌరవనీయులైన స్థాపకులందరికీ చాలా ధన్యవాదాలు తెలిపారు, మకాటిబ్ మారిఫుల్ ఖురాన్ యొక్క అన్ని శాఖల విద్యార్థులు తమ శైలిలో పాట్యాన్ని ఉత్తమ రీతిలో అందించారు. ఈ రోజుల్లో పిల్లలు మొబైల్ ఫోన్‌లను దుర్వినియోగం చేయడం వల్ల చాలా హాని జరుగుతుందని నిరూపించడం ఎంత ప్రమాదకరమో మేము ప్రదర్శించాము. దానిపై చర్చను మరింత మెరుగైన రీతిలో ప్రదర్శించాము. చివరగా ముఫ్తీ ఖాజా గుఫ్రానుద్దీన్ వారందరూ పిల్లలను సలహా ఇస్తూ నేడు శత్రువు ఇస్లాంను ఆయుధంగా ఉపయోగించి, మన అమాయక ముస్లిం ఆడపిల్లలను వారి తాత్కాలిక ప్రేమ అనే అగ్నిలో బంధించి విగ్రహాలుగా మారుస్తున్నారని, ఇంకా చాలా సార్లు దేవుని దుఃఖకరమైన భావాలు వస్తున్నాయని అన్నారు. అల్లాహ్ పట్ల భయం లేకపోవడం వల్ల మనకు ఇది జరిగిందని. గ్రామంలో నివసించే విద్యార్థులకు మరియు వారు పోరాడిన పాఠం నేర్చుకోవడానికి ఎటువంటి ఏర్పాట్లు లేని ప్రాంతాలకు ఇది వర్తిస్తుంది, అల్లాహ్ దయతో పాఠం నేర్చుకోవడానికి పూర్తి ఏర్పాట్లు చేయబడతాయి. పవిత్ర ఖురాన్ మరియు విద్యను నేర్చుకోవాలని ఉన్న చోట. అక్కడ ఆన్‌లైన్ పాఠాలు బోధించడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి, అక్కడ చదువుతున్న అమ్మాయిలు, మహిళా ఉపాధ్యాయులు సంతోషంగా ఉండాలి, మరియు మీరు చెప్పిన గొప్ప వ్యక్తులు కూడా ఉన్నారు, వారి మద్దతును అందించిన మరియు వారి కోసం ప్రార్థించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ముఫ్తీ తారిక్ జమీల్ ప్రార్థనల తర్వాత కార్యక్రమం ముగిసింది.

## కేంద్రం అమలు చేయబోతున్న ఏకీకృత పెన్షన్ స్కీమ్‌లో రాష్ట్ర ప్రభుత్వం చేరకుండా పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలి

**జగిత్యాల,జనవరి 27(తెలుగు వెలుగు):** గత ఆగస్టు మాసంలో కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన సోమనాథన కమిటీ సిఫారసుల మేరకు కేంద్ర ఆర్థిక శాఖ ఈనెల 14న విడుదల చేసిన గెజిట్ ప్రకారం 1-4-2025 నుండి అమలు చేయబోతున్న (యుపిఎస్) ఏకీకృత పెన్షన్ స్కీమ్ లో రాష్ట్ర ప్రభుత్వం చేరకుండా కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని %ూ=ుఖ% సంఘ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు అన్నారు పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈరోజు లంచ్ అవర్ లో జగిత్యాల అర్బన్ మరియు రూరల్ మండల తహసిల్దార్ ల్ కు ఏకీకృత పెన్షన్ స్కీమ్ లో రాష్ట్ర ప్రభుత్వం చేరవద్దని వినతి పత్రం ఇవ్వడం జరిగింది . రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన ప్రకారం ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలని వారు అన్నారు ఈ సందర్భంగా %ూ=ుఖ ుూ% జగిత్యాల్ అర్బన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విద్యాదేవి పద్మా రూరల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ విజయ్ రావు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎవియన్ రాజు చీటి భూపతి రావు దుబ్బయ్య శశికళ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వేణుగోపాలరావు హరీష్ షఫీ రమేష శోభన్ బాబు తిరుపతి వేణుగోపాల్ ప్రభాకర్ రాజేష్ బాపురెడ్డి సదానంద చారి నాగార్జున నరేష్ సుఖేష్ అబ్దుల్లా బేగ్ సుమలత అరుణ రాజేష్ తదితరులు పాల్గొన్నారు



## గ్రామాల అభివృద్ధిలో రహదారులే కీలకం...

● భూమి పూజ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.





**కరీంనగర్ జిల్లా ప్రతినిధి,జనవరి 27(తెలుగు వెలుగు):** గ్రామాల అభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు, కందికట్కూర్, కిష్టారావుపల్లి, వల్లంపట్ల, అనంతారం, ఇల్లంతకుంట, ముస్కానిపేట, సోమారంపేట, అనంతగిరి, దాచారం గ్రామాల్లో ?1.86 కోట్ల ఉపాధి హామీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ప్రజల జీవిత ప్రమాణాలను పెంచడమే తన ధ్యేయం అని తెలిపారు. రోడ్ల నిర్మాణం పూర్తి అయితే ప్రజల ప్రయాణం సులభతరం అవుతుందని, గ్రామీణ ఆర్థిక కార్యకలాపాలు వేగవంతమవుతాయని వివరించారు. ప్రధాన రోడ్ల నుంచి గ్రామాలకు లింక్ రోడ్లు, అప్రోచ్ రోడ్లను నిర్మించేందుకు ప్రాధాన్యతనిస్తూ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. వివిధ గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులు వేగంగా పూర్తవుతుండటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాల్లో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బి. రాఘవ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు పసుల వెంకటి, అంతగిరి వినయ్ కుమార్, వీరేశం, సురేందర్ రెడ్డి, నర్సింహారెడ్డి, సత్తవ్వ, కరుణాకర్ రెడ్డి, సంబంధిత అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమన్వయం, అభివృద్ధి పట్ల ఎమ్మెల్యే సంకల్పం స్థానిక ప్రజల హృదయాలను గెలుచుకుంటోంది.

## ప్రజావాణి ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్




**జగిత్యాల, జనవరి 27(తెలుగు వెలుగు):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు, కలెక్టర్లు బి,ఎస్ లత గౌతమ్ రెడ్డి,కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 43, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, అదనపు కలెక్టర్, బి, ఎస్ లత గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు,మధు సుధను,జివాకర్ రెడ్డి,కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## అంబాల రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు

● మెరుగైన వైద్యకోసం హైదరాబాద్ కి తరలించాలంటే సొంత డబ్బులతో వైద్యం చేయిస్తా.. ● మృత్యువాత పడిన మహిళకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తా..






**హనుమకొండ,జనవరి 27(తెలుగు వెలుగు):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ మునిపల్లె (కాశావాడ) కి చెందిన 23 మంది రైతు కూలీలు వంగాలపల్లి గ్రామంలో కూలీ వెళ్లి వస్తుండగా గూడూరు - అంబాల మార్గ మధ్యలో ఆటో ట్రాలీ ఆర్టీసీ బస్ ఢీకొట్టగా ఒకరు మరణించగా ఇద్దరు సీరియస్ మిగతా వాళ్లకు చిన్న చిన్న గాయాలు అయ్యాయి అని విషయం తెలిసిన వెంటనే వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హుటా హుటిన ఎంజీఎం ఆసుపత్రి కి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి వైద్యులను కోరి ఇబ్బంది ఉంటే మెరుగైన వైద్యకోసం హైదరాబాద్ కి తరలించాలంటే సొంత డబ్బులతో వైద్యం చేయిస్తా అని క్షతగాత్రుల కుటుంబాలను పరామర్శించి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రవాణా %ఽ% బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ఎమ్మెల్యే నాగరాజు ఫోన్ లైన్ లో మాట్లాడి క్షతగాత్రులకు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట హాసన్ పర్తి పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కిషన్, ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ %ఽ%బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తంగెళ్ళపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పొరెడ్డి మహేందర్ రెడ్డి, మండల మహిళా ఉపాధ్యక్షురాలు బత్తుల స్వాతి కాంగ్రెస్ నాయకులు ఎరుకొండ శ్రీనివాస్, రామంచ ఐల్లయ్య, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు క్షతగాత్రులను పరామర్శించారు.



# యూపీఎస్‌లో రాష్ట్ర ప్రభుత్వం చేరొద్దు

- **పీఆర్టీటియూ టీఎస్ టీఎస్ మండల అధ్యక్షుడు పోలు నాగరాజు**



**మొగుళ్లపల్లి,జనవరి 27(తెలుగు వెలుగు):** కేంద్ర ప్రభుత్వం సీపీఎస్ కు బదులుగా యూపీఎస్ (యునైటెడ్ పెన్షన్ స్కీమ్) కోసం గెజిట్ విడుదల చేసిందని, ఈ యూపీఎస్ గెజిట్ ను పూర్తిగా వ్యతిరేకిస్తూ. సోమవారం రోజున విరామ సమయంలో పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని అన్ని పాఠశాలల్లో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోలు నాగరాజు, గడ్డం అనిల్ కుమార్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం యూపీఎస్ లో చేరోద్దని, పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు అని, కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సీసీఎస్ రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని కోరుతూ. తహసిల్దార్ జాలీ సునీతకు వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి బి కుమారస్వామి, మండల అసోసియేట్ అధ్యక్షులు ఎన్ రవీందర్, మండల కార్యదర్శి జి చంద్రయ్య, ఎస్సీ, ఎస్టీ జిల్లా అధ్యక్షులు గొర్రె విజయ్, ఉపాధ్యాయులు భాస్కర్, సురేందర్, రాజు, రాము రాజ్ కుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ కరీంనగర్ రాక..

- **ఎస్సెస్సీ విద్యార్థులకు సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ఉచితంగా పంపిణీ...**



**కరీంనగర్, జనవరి 27(తెలుగు వెలుగు):** ఈనెల 29న బుధవారం హైదరాబాద్ నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ కరీంనగర్ పట్టణంలో పర్యటించనున్నట్లు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని షాసాహబ్ మొహోల్ల, ఆమెర్ నగర్ లోని ఎంఐఎం ఆఫీస్ దారుసలామ్ లో, కరీంనగర్ పట్టణంతోపాటు, జిల్లాలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం హైస్కూల్లలో ఎస్సెస్సీ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమానికి ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఉర్దూ మీడియం స్కూళ్లలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు, సాలారే మిల్లత్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా పంపిణీ చేసే ఈ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ను, మోడల్ క్వశ్చన్ పేపర్లను స్వీకరించేందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని, కరీంనగర్ పట్టణంతోపాటు జిల్లాలోని ఎంఐఎం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గులాం అహ్మద్ హుస్సేన్ కోరారు.

# కీ.శే.అయిత సత్యనారాయణ [62] చూపు సజీవం...

- **నేత్రదానంతో ఇద్దరికి చూపు...**
- **అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు...**
- **నేత్రాలను సేకరించిన LVP వరంగల్ టెక్నీషియన్ ప్రదీప్ ...**



**వీణవంక,జనవరి 27(తెలుగు వెలుగు):** కరీంనగర్ జిల్లా, వీణవంకమండలం నివాసి అయిన అయిత సత్యనారాయణ (62) 26.1.2025 రోజు మధ్యాహ్నం రెండు గంటలకు గుండెపోటుతో మృతిచెందడం జరిగింది. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, మరియు డీలర్ రామిడి శ్రీనివాస్ (శ్రీధర్), కంభంపాటి శివశంకర్ నేత్రదానంపై అవగాహన కల్పించగా , కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో, వరంగల్ ) ప్రదీప్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపడం జరిగింది. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన , కుమారుడు కోడలు అయిత శివశంకర్ –రజితలకు, కూతురు అల్లుడు బెజగం ప్రగతి, మధుకు , సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు,డీలర్ రామిడి శ్రీనివాస్ (శ్రీధర్), కంభంపాటి శివశంకర్ , వంగల రమేష్ , చిదురాల శ్రీనివాస్ కు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు ,, జిల్లా అధ్యక్షుడు నరహరి,,లగిశెట్టి చంద్రమౌళి, మరియు బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**టేకుమట్ల, జనవరి 27(తెలుగు వెలుగు):** కేంద్ర ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం సి పి ఎస్ కు బదులుగా ప్రవేశపెట్టిన యునిఫైడ్ పెన్షన్ స్కీమ్ యు పి ఎస్ ని వ్యతిరేకిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్ లో చేరొద్దని, ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఓ పి ఎస్ ఇవ్వాలని, సోమవారం రోజున భోజన విరామ సమయంలో టేకుమట్ల ఎమ్మార్వో విజయలక్ష్మి కి పి ఆర్ టి యు టిఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండి హకీమ్, ప్రధాన కార్యదర్శి పప్పుల సునీల్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మియాపురం జగన్నాధం, రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు మేకల సదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కలాల ముత్యంరెడ్డి, మండల అసోసియేట్ అధ్యక్షులు సోమిడి స్వామి, మండల మహిళా ఉపాధ్యక్షురాలు వరికోలు ఉమాదేవి, మండల కార్యదర్శి సంగినేని పృథ్వీరాజ్, ఉపాధ్యాయులు రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.




# ఉత్తమ సేవలకు దక్కిన అరుదైన గౌరవం

- **ఉత్తమ అధికారులుగా ఎంపికై ఎమ్మెల్యే గండ్ర, కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకుంటున్న అధికారులు ఎస్ఐ బి అశోక్, సబ్ సెంటర్ డాక్టర్ సంధ్య, కార్యదర్శి అనూష, ఏఎల్ఎం మహిపాల్**



**మొగుళ్లపల్లి,జనవరి 27(తెలుగు వెలుగు):** మండలంలో పలుశాఖల్లో. వివిధ హొదాల్లో పని చేస్తున్న అధికారులు ప్రజలకు ఉత్తమ సేవలు అందించడంతో వారిని గుర్తించిన ఉన్నతాధికారులు రిపబ్లిక్ డే జనవరి 26న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో వారిని ఘనంగా శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వృత్తి ధర్మంలో నిరంతరం 24 గంటల పాటు ప్రజాసేవలో నిమగ్నమైన మొగుళ్ళపల్లి ఎస్ఐ బి అశోక్, వేములపల్లి సబ్ సెంటర్ డాక్టర్ సంధ్య, బంగ్లాపల్లి పంచాయతీ సెక్రెటరీ అనూష, ఏఎల్ఎం మహిపాల్ లను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మలు ప్రశంసా పత్రాలను అందించి. శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ. ఎంతో కష్టపడి చదివి. ఉన్నతమైన స్థానంలో ఉండి. మంచి సహృదయంతో. నిస్వార్థంగా సేవ చేస్తూ. ప్రజల మనస్సును గెలుచుకున్న అధికారులు అరుదుగా ఉంటారని, వారే ఉన్నతమైన స్థానంలో నిలబడతారని ఎమ్మెల్యే , జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులుగా ఎంపికై అవార్డులను స్వీకరించిన ఉత్తమ అధికారులను. మండలంలోని ప్రజాప్రతినిధులు, తోటి ఉద్యోగులు అభినందిస్తున్నారు.

# మానకొండూరులోనీ పేదలకు ఇళ్ల నిర్మాణనికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి,జనవరి 27(తెలుగు వెలుగు):** తిమ్మాపూర్ మానకొండూరు నియోజకవర్గంలో పేదల కోసం 3,500 ఇళ్లను నిర్మించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఈ ప్రక్రియ త్వరలో ప్రారంభం అవుతుందని డీసీసీ పార్టీ ఆఫీస్ ఇంచార్జ్ గోపు మల్లా రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, వారి వైఫల్యాన్ని ప్రజలకు వివరించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని అన్నారు.రసమయి బాలకృష్ణ మీరు మానకొండూరు నియోజకవర్గానికి 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్నా, ఒక్క డబుల్ బెడ్‌రూమ్ హౌస్ కూడా పూర్తి చేయలేకపోయారు. అలాంటి మీరు ఇళ్ల గురించి మాట్లాడే హక్కు కోల్పోయారు," అని గోపు మల్లా రెడ్డి విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్లు అందించే విషయంలో 100 శాతం కట్టుబడి ఉందని, పేదల సంక్షేమమే వారి లక్ష్యమని తెలిపారు. ఈ ప్రణాళిక బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠంగా నిలుస్తుందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు."మాకు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే ముఖ్యమైంది. పేదలకు గౌరవంగా ఉండే ఇళ్లను అందించడం ద్వారా మానకొండూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తాం," అని గోపు మల్లా రెడ్డి అన్నారు. ఇలాంటి పథకాల ద్వారా పేదల అభివృద్ధికి కాంగ్రెస్ ఎల్లప్పుడూ ముందుంటుందని హామీ ఇచ్చారు

# ఒకే తిరగ పనిచేస్తున్న రెండు పార్టీలు

- **2027లో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయం**
- **బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు**



**టేకుమట్ల, జనవరి 27(తెలుగు వెలుగు):** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ ఈ రెండు పార్టీలు దొందు దొందే అని భారతీయ జనతా పార్టీ టేకుమట్ల మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు అన్నారు. సోమవారం ఆయన టేకుమట్ల మండలంలోని ప్రెస్ క్లబ్ లో నాయకులతో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ బిఆర్ఎస్ ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటూ ప్రజల అభివృద్ధిని విస్మరించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు సార్వత్రిక ఎన్నికలకు ముందు అనేక అబద్ధపు హామీలు ఇచ్చి సంవత్సరకాలం గడిచినా కూడా వాటిని అమలు పరచడంలో విఫలమైందన్నారు. అదేవిధంగా రెండు లక్షల రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ దాన్ని అమలు చేయడంలో రైతన్నలకు అన్యాయం చేసిందన్నారు. కొంతమంది రైతులకు రుణమాఫీ కాక అప్పుల ఊబిలో కూరుకుపోయి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని పూర్తిస్థాయిలో అమలు పరచడంలో మాత్రం అట్టడుగు స్థానంలో ఉందన్నారు. రెండు లక్షల పైన ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటనలు చేశారని ప్రస్తుతం మాట తప్పడం సరైంది కాదు అన్నారు. రుణమాఫీ రైతు భరోసా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మహాలక్ష్మి ఇందిరమ్మ ఇండ్లు యువ వికాసం చేయూత తదితర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయబోయే పథకాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా ఏ ఒక్క పథకం కూడా అమలు జరగడం లేదన్నారు. గత బిఆర్ఎస్ పది సంవత్సరాల ప్రభుత్వ పాలనలో అవినీతి పాలనైందని ప్రతి పథకం అమలు కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఉద్యోగాల కల్పనలో బిఆర్ఎస్ యువతను ఏమాత్రం పట్టించుకోలేదు అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ రాష్ట్రంగా మార్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్తారని అన్నారు. స్థానిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని ప్రజలు కోరుకుంటున్నారని జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచి వార్డు సభ్యులు కౌన్సిలర్లు బిజెపి అభ్యర్థులే ఎక్కువ స్థానంలో గెలుపొందుతారని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వాటిని చిట్ట చివరి లబ్ధిదారుకు అందే విధంగా పాలన చేస్తుందన్నారు. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో భారతదేశం అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తుంది అన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పీఎం ఆవాస్ యోజన ప్రధానమంత్రి జ్యోతి భీమా యోజన జీవన రక్ష బీమా యోజన సంసద్ ఆదర్శ గ్రామ యోజన పీఎం ముద్ర యోజన జన్ ధన్ ఉజ్వల భారత్ స్వచ్ఛభారత్ మిషన్ డిజిటల్ ఇండియా మిషన్ అటల్ పెన్షన్ యోజన పంటల బీమా పథకం తదితర అనేక సంక్షేమ ఆయుష్మాన్ భారత్ దేశవ్యాప్తంగా అమలు చేస్తూ ప్రజలకు అన్ని విధాల బిజెపి ప్రభుత్వం మేలు చేస్తుందన్నారు. 2027 లో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు శ్రీపతి రవి మండల నాయకులు చిట్యాల విజయ్ కుమార్ బూత్ అధ్యక్షులు సాయి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మందుల అమ్ముతున్న ఒకరిపై కేసు నమోదు

**టేకుమట్ల,జనవరి 27(తెలుగు వెలుగు):** టేకుమట్ల మండలం మందలోరీ పల్లి గ్రామంలో 26 జనవరి 2025 సాయంత్రం 6 గంటల ప్రాంతంలో రైతన్న క్రాప్ కేర్ అనే కంపెనీకి చెందిన సేల్స్ పర్సన్ బొంగు శ్రీలత వైఫ్ ఆఫ్ శ్రీను రెసిడెంట్ ఆఫ్ చిట్యాల ఆఫ్ నల్గొండ డిస్ట్రిక్ట్ అరుణమే నీమ్ ఆయిల్ బయో ప్రోడక్ట్ అని మిర్చి పంటకు ఈ మందు వాడినట్లయితే క్రిమి కీటకాలు నశిస్తాయి అని చెప్పి ప్రజలకు మోసం చేసి నకిలీ మందులు అమ్మడానికి ప్రయత్నించగా ఈ విషయం తెలిసిన టేకుమట్ల అగ్రికల్చర్ ఆఫీసర్ మెరుగు కళ్యాణి ఫిర్యాదు మేరకు సదరు మహిళపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టేకుమట్ల ఎస్సై సుధాకర్ తెలిపినారు ఎవరైనా అమాయకపు రైతులను మోసం చేసి వారికి నష్టం వాటిల్లే విధంగా చేసినట్లయితే అటువంటి వ్యక్తులపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడతాయి అని హెచ్చరించినారు

# దమ్మాయిగూడ మున్సిపల్ పాలకవర్గానికి కమిషనర్ ఘనంగా సత్కారం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,జనవరి 27(తెలుగు వెలుగు):** తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలుత ఏర్పడిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా దమ్మైగూడ మున్సిపాలిటీ పాలకవర్గం నేటికి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మున్సిపల్ లోని తిరుమల గార్డెన్ లో ఏర్పాటుచేసిన సన్మానసభ లో గౌరవ చైర్మన్ తో సహా కౌన్సిలర్లకు మున్సిపల్ కమిషనర్ ఘనంగా శాలువా, మెమోంట్ తో సత్కరించారు, ఈ సందర్భంగా కౌన్సిలర్స్ మాట్లాడుతు మాకు ఓటు వేసి మమల్ని గెలిపించి అధికారన్ని అందించిన ప్రజలకు ధన్యవాదములు చెప్పుతు రాబోయే రోజుల్లో మేమందరం కూడా మీకు అందుబాటులో ఉండి ఎలాంటి సమస్య వచ్చిన మీ తరపున పోరాడుతామని అండగా ఉంటామని తాజా మాజీ కౌన్సిలర్స్ హామీ ఇచ్చారు

# తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

**- సమ్మె నోటీస్ ఇచ్చిన కార్మిక జెఏసి**




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,జనవరి 27(తెలుగు వెలుగు):** తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ సమ్మె నోటీస్ ఇచ్చిన కార్మిక జేఏసీ యాజమాన్యానికి 21 డిమాండ్లతో సమ్మె నోటీస్ ఆర్టీసీ ప్రైవేటీకరణ, పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం సమ్మెకు సిద్ధమవుతున్న కార్మికులు ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని బస్ భవన్ వద్ద భారీగా చేరుకున్న ఆర్టీసీ కార్మికులు, యూనియన్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పినట్లు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో డిపోలను ప్రైవేట్ సంస్థల చేతుల్లో పెడుతున్నారు, ప్రభుత్వంలో విలీనం, 2021 పీఆర్సీ, వేతన పెండింగ్ బకాయిల సమస్యలు పరిష్కరించాలని కార్మిక జేఏసీ డిమాండ్.

# జయపురం గ్రామ దేవస్థాన చైర్మన్‌గా అశోక్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**నర్సింహులపేట,జనవరి 27(తెలుగు వెలుగు):** మండలం లోనిజయపురం గ్రామ శ్రీ వేణుగోపాలస్వామి, సీతారా మస్వామి దేవస్థాన చైర్మన్ గా నెలకుర్తి అశోక్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి పాటు పడతానని దేవుని కళ్యాణ మహోత్సవన్నిఘనంగా నిర్వహిస్తనని,ఈ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నెలకుర్తి నర్సింహారెడ్డి, గోపాల్ రెడ్డి, సత్తిరెడ్డి,రావుల శ్రీనివాస్, బొల్లం వాసు, ఐలయ్య లింగారెడ్డి, మాజి సర్పంచ్ యాకన్న, బిక్షం తదితరులు పాల్గొన్నారు



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం, 28 జనవరి 2025





## ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు

**యాడికి జనవరి 27(తెలుగు వెలుగు):** తాడిపత్రి నియోజవర్గం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర 76వ గణతంత్ర దినోత్సవం రోజున మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ఇచ్చిన సందర్భంగా తాడిపత్రి పట్టణ అధ్యక్షుడు పి. రాజారత్నం ఎమ్మార్పీఎస్, పట్టణ ప్రధాన కార్యదర్శి శివుడు ఎమ్మార్పీఎస్, ఆధ్వర్యంలో కేక్ కటింగ్ సంబరాలు జరుపుకున్నారు. తాడిపత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎం.పీ. పుల్లయ్య ఎమ్మార్పీఎస్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఏ.బి.సి.డి. వర్గీకరణ కోసం 1994 జూలై ఏడవ తారీఖున మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించిన దినం నుండి 30 సంవత్సరాలు నిరంతరం పోరాటం చేస్తూనే సామాజిక న్యాయం కోసం, ప్రజల సమస్యల పైన న్యాయ పోరాటాలు చేస్తున్న మందకృష్ణ సేవలను గుర్తించి పద్మశ్రీ అవార్డును కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం ఎంతో ఆనందంగా ఉందని ఎంపీ పుల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో శివుడు ఎమ్మార్పీఎస్, మంజుల ఎమ్మార్పీఎస్ మహిళ నాయకురాలు, సి. బాబయ్య, గంగరాజు, పులి లక్ష్మీనారాయణ, ఓబులేష్, తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా పత్తికొండవాసి యడవల్లి సురేంద్రబాబు నియామకం



**పత్తికొండ జనవరి 27(తెలుగు వెలుగు):** ఏబీవీపీ ఆంధ్రప్రదేశ్ నూతన రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా పత్తికొండకు చెందిన యడవల్లి సురేంద్రబాబు నియమితులయ్యారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) ఆంధ్రప్రదేశ్ 43వ రాష్ట్ర మహాసభలు ఈ నెల 24, 25,26వ తేదీల్లో విశాఖపట్నంలోజరిగాయి. ఇందులో రాబోవు సంవత్సరానికి గాను నూతనంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా యడవల్లి సురేంద్రబాబు ఎంపికయ్యారు. ఈ యువకుడు పత్తికొండకు చెందిన వాడు, గతంలో ఏబీవీపీ శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఇన్చార్జిగ, తిరుపతి నగర కమిటీ సభ్యుడిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లా సెల్ కో కన్వీనర్గా, ఆంధ్రప్రదేశ్ స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యుడుగా అనేక బాధ్య తలు నిర్వర్తించారు. ఇతను ప్రస్తుతం తిరుపతిలో న్యాయ విద్య అభ్యసిస్తున్నా డు. ఈ సందర్భంగా యడవల్లి సురేంద్రబాబు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నాకు అవకాశం ఇచ్చిన రాష్ట్రంలోని విద్యార్థి పరిషత్ కార్యకర్తలకు, రాష్ట్ర శాఖ పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర విద్యారంగంలో ఉన్న అనేక సమస్యల పరిష్కారానికై అన్ని రకాలుగా పోరాడుతానని తెలియజేశారు.

## గణతంత్రం దినోత్సవ వేడుకల్లో ఎడిఫై విద్యార్థుల ప్రతిభ

**కర్నూలు జనవరి 27(తెలుగు వెలుగు):** గణతంత్రం దినోత్సవం సందర్భంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఎడిఫై విద్యార్థులు ఆత్మ రక్షణ టైక్వాండో కలలు ప్రదర్శించినందుకు గాను వారికికలెక్టర్, ఎస్పీ, డీఈవో చేతులమీదుగా ప్రశంస అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎడిఫై పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు ప్రిన్సిపాల్ జోసెఫ్ డేవిడ్ మాట్లాడుతూ విద్యార్థులు విన్నేసాలు అద్భుతంగా చేసినందుకు వాళ్లను ప్రత్యేకతంగా అభినందించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలోప్రిన్సిపాల్ జోసెఫ్ డేవిడ్ అఖిలాండేశ్వరి, ప్రత్యూష , సురేష్ రాజ, సైమన్ ,సురేష్ శ్రద్ధ శ్రీ, మాట్లాడుతూ టైక్వాండో ప్రదర్శన ఇవ్వడం మాకు చాలా సంతోషంగా ఉంది అన్నారు.చరణ్ వినయ్ రాయుడు, మనో శ్రద్ధ శ్రీసాయి ,శ్రద్ధ శ్రీ ,వైష్ణవి రెడ్డి, ఏషిక కబాయిఈ కార్యక్రమంలో పిఇటి గోపాల్, ప్రతిభ ,వలి టైక్వాండో మాస్టర్ పాల్గొన్నారు.



# హెల్మెట్ ధారణతో ప్రాణాపాయం నుండి రక్షణ పొందండి

**• విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**

**విజయనగరం జనవరి 27(తెలుగు వెలుగు):** విజయనగరం జిల్లా కేంద్రంలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, రోడ్డు ప్రమాదాల్లోప్రాణాపాయం నుండి రక్షణ పొంది, సురక్షితంగా గమ్య స్థానాలు చేరుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జనవరి 27నపిలుపునిచ్చారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా విజయనగరం ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ ధారణ పట్ల అవగాహన కల్పించేందుకు "హెల్మెట్ అవగాహన ర్యాలీ" విజయనగరం పట్టణం ఆర్టిసి కాంప్లెక్స్ నుండి కోట జంక్షన్, మూడు లాంతర్లు, గంట స్థంభం, కే.పి. టెంపుల్, చెన్నై షాపింగు మాల్, రైల్వేస్టేషను రోడ్డు మీదుగా తిరిగి ఆర్టీసి కాంప్లెక్స్ చేరేంత వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహనకార్యక్రమానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ముఖ్య అతిథిగా హాజరై, హెల్మెట్ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - ద్విచక్ర వాహనాలపై సురక్షితంగా ప్రయాణంసాగించేందుకు ప్రతీ వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలన్నారు. ప్రతి సంవత్సరం చాలా మంది వాహనదారులు రహదారి ప్రమాదాలలో కేవలం హెల్మెట్ ధరించని కారణంగానే మరణిస్తున్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించక పోవడం వలన రహదారి



ప్రమాదాల్లో తలకు తీవ్ర గాయాల పాలై, గోల్డెన్ అవర్స్ లో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. వాహనాలు నడిపినపుడు ప్రతీ వాహనదారుడు విధిగా హెల్మెట్ ధరిస్తే, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పటికీ చిన్న గాయాలతో ప్రాణాలను రక్షించుకొనే పరిస్థితులు ఉంటాయన్నారు. రహదారి ప్రమాదాల్లో 50శాతం వాహనదారులు హెల్మెట్ ధరించని కారణంగానే మరణిస్తున్నారన్నారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా హెల్మెట్ ధరించుట వలన కలిగే లబ్ధిని వాహనదారులకు వివరించి, హెల్మెట్ ధారణపట్ల అవగాహన కల్పించి, ప్రతీఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించే విధంగా చేయాలనే సంకల్పంతో జిల్లా పోలీసుశాఖ పని చేస్తుందన్నారు.ప్రజలందరికి హెల్మ్ ధారణ పట్ల అవగాహన కల్పించి, వారిలో చైతన్యం వచ్చే విధంగా అవగాహన కార్యక్రమాలుచేపడతామని జిల్లా ఎస్పీ తెలిపారు. ద్విచక్ర వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,హెల్మెట్ ధరించని యెడల వాహనదారులపై ఎం.వి.నిబంధనలు ప్రకారం అపరాధ రుసుం విధిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ద్విచక్ర వాహనంపై ఇంటి నుండి బయటకు వస్తే తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నిర్లక్ష్యం కారణంగా వారి కుటుంబాలు వీధిన పడకూడదన్నారు. అతివేగం ప్రమాదకరమని, వేగంకన్నా సురక్షిత ప్రయాణం ముఖ్యమని జిల్లా ఎస్పీ అన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రాణాపాయం నుండి రక్షణ పొంది, ప్రమాదాల నివారణలో పోలీసుశాఖకు సహకరించాల్సిందిగా ప్రజలను జిల్లా ఎస్పీవకల్ జిందల్ కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, డిటిసి డి.మణికుమార్, ఎం.వి.ఐలు ఎం.మురళీకృష్ణ, యు.దుర్గా ప్రసాద్, డిఎస్పీలు ఎం.శ్రీనివాసరావు, యూనివర్స్, సిఐలు సూరి నాయుడు, ఎస్.శ్రీనివాస్,టి.శ్రీనివాసరావు, జి.రామకృష్ణ, ఎస్.కాంతారావు, బి.లక్ష్మణరావు, ఆర్ఐలు ఎన్.గోపాల నాయుడు, శ్రీనివాసరావు,ఇతర పోలీసు అధికారులు, ఆర్టీసి డిఎం, ఎస్.సి.సి. విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలు లేని ప్రొద్దుటూరును ఎప్పుడు చేస్తావు పెద్దాయన..

**• వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి**

**ప్రొద్దుటూరు జనవరి 27(తెలుగు వెలుగు):** అసాంఘిక కార్యక్రమాలు లేని పొద్దుటూరును ఎప్పుడు చేస్తారని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ప్రశ్నించారు. సోమవారం స్థానిక వైసిపి కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకులు పదే పదే వైసిపి లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారు వున్నారని మాట్లాడుతున్నారని వారు 2014-19 నుండి టిడిపి లో లేరా ప్రస్తుతం కూటమి అధికారంలోకి రాగానే మళ్లీ చేరడం లేదా అని ప్రశ్నించారు. దొరసానిపల్లె, చౌటపల్లెలో వ్యక్తుల కోసం తాము ఎస్పీ ని బదిలీ చేయించామని మాట్లాడిన వారికి గతంలో వరదరాజులరెడ్డి వారి కోసమే సిఐని బదిలీ చేసిన విషయం తెలియదా అని ప్రశ్నించారు. టిడిపి సీనియర్ నాయకులు ఇ.వి. సుధాకర్ రెడ్డి ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, ఆయన తనయుడు కొండారెడ్డి మంచితనం పై కితాబివ్వడం హాస్యాస్పదంగా వుందన్నారు. జార్జ్ కారొనేషన్ క్లబ్ లో చిన్న చిన్న చెస్, క్యారమ్స్ తదితర ఆటలు ఆడితే తాము అభ్యంతరం తెలిపే వారం కాదని, అక్కడ వేలల్లో జరగడాన్నే తాము తప్పు పడుతున్నామన్నారు. అక్కడి రూములను కూడా పలువురు ప్రముఖులు లీజ్ కి తక్కువ ధరకు తీసికొని, వేరే వ్యక్తులకు అధిక బాడుగలకు ఇచ్చి క్లబ్ కు ఆ తక్కువ మొత్తం కూడా చెల్లించ లేదనే విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. క్లబ్ ద్వారా రోడ్డు పాలైన ఎన్నో కుటుంబాలను కనీసం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాజకీయ నాయకులతో పోటోలు దిగిన ప్రతి ఒక్కరికీ వారు చేసే చర్యలతో సంబంధం వుందని ఆపాదించడం సరికాదన్నారు. ఇకనైనా టిడిపి నాయకులు తమ పార్టీ, తమ మాజీ ఎమ్మెల్యే, తమ నాయకులపై ఇప్పటికైనా చవకబారు విమర్శలు మాని, ప్రొద్దుటూరు అభివృద్ధి పై దృష్టి సారించాలని, తమ పాలనలో ఎంపీ అవినాష్ రెడ్డి, అప్పటి




ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మంజూరైన దాదాపు 300 కోట్ల నిధులు వెనక్కి వెళ్ళకుండా పనులు చేయించాలని, కుంటు పడిన మార్కెట్ నిర్మాణం పూర్తి చేయించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సోములవారిపల్లె పంచాయతీ ఉప సర్పంచి మార్తల కృష్ణా రెడ్డి, వైసిపి నాయకులు గోపిరెడ్డి వెంకట రమణయ్య, చౌడం రవి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు

**• జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



**కడప జనవరి 27(తెలుగు వెలుగు):** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత పిజిఆర్ఎస్ నోడల్ అధికారి, జడ్పి సీఈవో ఓబులమ్మ పిజిఆర్ఎస్ దరకాస్తు లపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు. డిఆర్వో విశ్వేశ్వర్ నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి నాగేశ్వరరావు, ఎస్డీసి వెంకటపతి, శ్రీనివాసులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే మన లక్ష్యం

**• అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి**



**తిరుపతి జనవరి 27(తెలుగు వెలుగు):** ప్రజల నుండి వచ్చే వినతుల పరిష్కారమే మనందరి లక్ష్యమని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా 8 మంది, మరో 45 మంది వినతులు ద్వారా సమస్యలను విన్నవించారని అదనపు కమిషనర్ తెలిపారు. ఇందులో ముఖ్యంగా టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, తాను వికలాంగుడని తన స్టాల్ తొలగించారు న్యాయం చేయాలని, నగరంలో కుక్కల బెడద తగ్గించాలని, ఇంటి కొరకు నగదు చెల్లించాలని ఇల్లు మంజూరు చేయాలని, లేదా నగదు ఇవ్వాలని, జబ్బార్ లే ఔట్ నందు బోరు మరమ్మత్తులు చేయాలని, కోటకొమ్మల వీధి నందు సెట్ బ్యాక్ లేకుండా కాలువపై నిర్మాణం చేస్తున్నారు ఆపాలని, ఉపాధ్యాయ నగర్ నందు రోడ్డు ఆక్రమించి పార్కింగ్ చేస్తున్నారని, రైల్వే కాలని లో రోడ్డు మరమ్మత్తులు చేయాలని, అందరికీ ఇండ్లు పథకంలో పట్టా ఇచ్చి స్థలం చూపలేదని, లక్ష్మీపురం కూడలి నందు గల శంకరంబాడి విగ్రహంకు మెట్లు ఏర్పాటు చేసి, సుందరీకరణ చేయాలని, ప్రకాశం రోడ్డులోని మున్సిపల్ కాంప్లెక్స్ లో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, వీధి వ్యాపారులకు గుర్తింపు ఇవ్వాలని, వారికి లైసెన్స్ లు ఇవ్వాలని కోరారు. ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, ఉద్యానవన శాఖ అధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, డిఈలు, సూపరింటెండెంట్లు, శానిటరీ సూపర్ వైజర్లు, పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

# విద్యాశాఖకు 20 శాతం నిధులు కేటాయించాలి: పల్లగొర్ల మోదీరాందేవ్



**చౌటుప్పల్ జనవరి 27(తెలుగు వెలుగు):** విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి కి వినతిపత్రం బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్, ఎడ్ల మహాలింగం అందించారు వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన ?7500 కోట్ల బకాయిలను విడుదల చేయాలని ఇప్పుడు ఇస్తున్న స్కాలర్షిప్ 5000 నుండి 20 వేలకు పెంచాలి చదువుకునే ప్రతి విద్యార్థికి ప్రభుత్వమే పూర్తి ఫీజు భరించాలి విద్యాశాఖ మంత్రిని నియమించి రానున్న 2025 బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి విద్యార్థులకు ఇస్తా అన్న ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలి యువతలకు స్కూటీలు ఇవ్వాలి సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలు 3500 పెంచాలి సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి స్కాలర్షిప్ అందకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉన్నది ఇంటర్ విద్యార్థులకు ఇస్తున్న రియంబర్స్మెంట్ 1700 నుండి 10000 పెంచాలి రాష్ట్రంలో ఖాళీ ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలి నిరుద్యోగలకు 3000ల నిరుద్యోగభృతి ఇవ్వాలి ప్రభుత్వ మేనిఫెస్టోల ఇచ్చిన అన్ని హామీల అమలు చెయ్యాలి విద్యార్థుల సమస్యలపై ఐఏఎస్ కమిటిని ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని ఆర్డీవో ని కోరడం జరిగింది ఈ సమావేశంలో ఎడ్ల మహాలింగం, అశోక్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

# సూర్య నమస్కారాలతో రథసప్తమి వేడుకలకు శ్రీకారం

**• జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం జనవరి 27(తెలుగు వెలుగు):** అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుకలను మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించి ఆ వైభవాన్ని నలు దిశల చాటి చెబుదామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. అరసవల్లి ఆలయంలో సూర్య నమస్కారాలను స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా అధికారులు, ఆర్ట్ ఆఫ్ లివింగ్, యోగా శిక్షకులతో కలిసి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తొలిసారి రాష్ట్ర పండుగగా గుర్తింపు తెచ్చుకున్న రథసప్తమి వేడుకలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. అందులో భాగంగానే 'కర్టెన్ రైజర్ ' గా ఈ సూర్య నమస్కారాలు నిర్వహించామన్నారు. మరలా ఫిబ్రవరి 2వ తేదీన సూర్య నమస్కారాలతో మూడు రోజుల వేడుకలు ప్రారంభమవుతాయని చెప్పారు. సుమారు ఐదువేల మందితో 80 అడుగుల రోడ్డులో రికార్డు స్థాయిలో సూర్య నమస్కార కార్యక్రమం ఉంటుందని అన్నారు. వేడుకలు ప్రారంభం రోజు రాష్ట్ర స్థాయి వాలీ బాల్ పోటీలు నిర్వహిస్తామని, అలాగే గ్రామీణ క్రీడలైన (జిల్లా స్థాయి) కర్రసాము, సంగిడీలు, ధాన్యం గోనెలు ఎత్తడం, వెయిట్ లిఫ్టింగ్ తదితర క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే కోలాటం, తప్పెగుళ్లు చెంచు బాగోతం, చెక్కభజన, తుర్పు భాగవతం, తాలీ ఖానా, నాద స్వరం, పెద్దపాడు డప్పు వాయిద్యం, గిరిజనుల ధిమ్సా నృత్యం, నేలవేషాలు లాంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. గణపతి శర్మ (సంగీతం), నీరజా సుబ్రమణ్యం, శ్రీకాంత్ బృందాలతో డ్యాన్సులు, సంప్రదాయం గురుకులం ద్వారా నృత్యం, ప్రముఖ గాయకురాలు మంగ్లీతో ఆర్కెస్ట్రా వంటివి నిర్వహిస్తామన్నారు. జిల్లాలో తొలిసారి హెలికాప్టర్ ద్వారా టూరిజం సర్క్యూట్ ను చూసే అవకాశం కల్పిస్తామని చెప్పారు. అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా జరిగేలా జిల్లా యంత్రాంగం పనిచేస్తున్నదని కలెక్టర్ వివరించారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ మూడు తరాలు గుర్తు పెట్టుకునే విధంగా నిర్వహించే ఈ రథసప్తమి వేడుకలు చిక్కోలు ఆధ్యాత్మిక చరిత్రలో ఒక కలికితురాయిగా నిలిచిపోనున్నదని ఆకాంక్షించారు. రథసప్తమికి ముందుగా సూర్య నమస్కారాలుతో రథసప్తమి వేడుకలకు శ్రీకారం చుట్టిన జిల్లా అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష, జిల్లా పంచాయతీ అధికారి భారతీ సౌజన్య, డా.జగదీష్ ఆయుష్ విభాగం, ముఖ్య ప్రణాళికా అధికారి లక్ష్మి ప్రసన్న ,జిల్లా ఉపాధి అధికారి సుధ, వికలాంగుల శాఖ ఏడి కవిత, తదితరుల పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తాం

**• టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి**

**ఓబులవారిపల్లి జనవరి 27(తెలుగు వెలుగు):** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సీనియర్ ఎలక్ట్రిషన్ నరసింహులు ఆధ్వర్యంలో ప్రైవేట్ ఎలక్ట్రిషన్ అసోసియేషన్ మెంబర్స్ ఆధ్వర్యంలో సోమవారంసమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి టిడిపి యువ నాయకులు ముక్కాసాయి వికాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖలు లోకి అత్యంత ప్రమాదకరమైన శాఖ ప్రాణాల అరచేతులు పెట్టుకుని విధులు నిర్వహించే శాఖ విద్యుత్ శాఖ అని పేర్కొన్నారు విద్యుత్ కార్మికులు ప్రాణాలు తెగించి ప్రజలకు సేవలు అందిస్తూ రాత్రనకా పగలనకా వర్షాకాలంలో కూడా ప్రజలకు అందుబాటులో ఉండి విద్యుత్కు అంతరాయం కలగకుండా విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తున్నారని వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు అంతే కాకుండా ప్రైవేట్ విద్యుత్ కార్మికులు కూడా ప్రభుత్వం నుంచి ఏదైనా ఆర్థిక సహాయం అందించి వారి సమస్యలు పరిష్కరించే విధంగా భృతి కల్పిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# పదిలక్షల రూపాయల వరకు పన్ను మినహాయింపు ఇవ్వాలి

**• ఎస్పార్ వెంకట జనార్ధన రెడ్డి**

**కడప టౌన్ జనవరి 27(తెలుగు వెలుగు):** గత పదేళ్లుగా అధికారంలో వున్న కేంద్ర ప్రభుత్వం వేతన జీవులకు చేసిన మేలు చెప్పుకోతగ్గ స్థాయిలో లేదు,పన్నుల పెంపు వలన , నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకడం వలన సగటు ఉద్యోగి బ్రతకడమే కష్టం అయ్యింది కావున కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెడుతున్న బడ్జెట్లో వేతన జీవులకు కనీసం పదిలక్షల రూపాయల వరకు పన్ను లేకుండా చేయాలని తదనంతరం పదైదు లక్షల వరకు అయిదు శాతం పన్ను, పదైదు నుండి ఇరవై వరకు పది శాతం పన్ను ఇరవై నుండి ఇరవై అయిదు వరకు పదైదు శాతం పన్ను విధించేలా నూతన పన్ను విధానం వుండాలని ఏపీసిపిఎస్ఈఏ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్సార్ వెంకట జనార్ధన రెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ మదన్ మోహన్ రెడ్డి, బి ఖాదర్ భాషా ఒక ప్రకటనలో కోరారు. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని, ప్రభుత్వం విదిస్తున్న జివిస్టీ లను దృష్టిలో పెట్టుకొని సగటు మధ్యతరగతి వ్యక్తులకు,ఉద్యోగులకు అనుకూలం అయిన విధానాలను ఇప్పటికైనా ప్రభుత్వం చేపట్టాలని అలాగే పెట్రోల్ మరియు పెట్రోలియం ప్రొడక్ట్స్ ను జీఎస్టీ పదిలోకి తీసుకుని రావాలని ,అలాగే పెన్నులు,పెన్సిల్స్, రబ్బర్స్, షార్పెనర్స్, ఆరోగ్య భీమా పాలసీలు, శానిటరీ నాప్కిన్స్ మీద విధిస్తున్న జివిస్టీ ను తొలగించి వాటిని జివిస్టీ పరిధి నుండి మినహాయించాలని వారు తెలిపారు.

# దేశంలో పెండింగ్ కేసుల సంఖ్య చాలా ఎక్కువ

**• జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి కల్యాణ చక్రవర్తి**



**విజయనగరంజనవరి 27(తెలుగు వెలుగు):** విజయనగరం జిల్లాలో మధ్యవర్తిత్వం ద్వారా చాలవరకు కేసులకు పరిష్కారం చూపవచ్చునని, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణచక్రవర్తి సూచించారు. వ్యాజ్యాల పరిష్కారానికి రాజీ కూడా ఒక మార్గమేనని ఆయన స్పష్టం చేశారు. సుప్రీకోర్టు మీడియేషన్ కౌన్సిలేషన్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో, స్థానిక జిల్లా కోర్టు సముదాయంలో, ఉమ్మడి జిల్లా న్యాయవాదులకు, రిటైర్ట్ న్యాయాధికారులకు, సామాజిక కార్యకర్తలకు 40 గంటల మధ్యవర్తిత్వ శిక్షణా కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా న్యాయమూర్తి సాయికల్యాణచక్రవర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రారంభోపన్యాసం చేస్తూ, దేశంలో పెండింగ్ కేసుల సంఖ్య చాలా ఎక్కువగా ఉందన్నారు. ఒక్క సుప్రీంకోర్టులోనే సుమారు 60 లక్షల కేసులు, రాష్ట్ర హైకోర్టులో 2.5లక్షల కేసులు పెండింగ్ ఉన్నాయని చెప్పారు. మధ్యవర్తిత్వం ద్వారా వీటిలో చాలా కేసులకు పరిష్కారం చూపించవచ్చునని అన్నారు. ఎన్ఐ చట్టానికి సంబంధించి, చెక్‌బౌన్స్ కేసులో పదేళ్లకు పైగా తిరిగే బదులు, మధ్యవర్తిత్వం ద్వారా ఈ కేసును పరిష్కరించుకుంటే, సమయం, డబ్బు ఆదా అవుతాయని ఉదహరించారు. ఇరుపక్షాల ఆలోచనా దృక్పథాన్ని మార్చడం ద్వారా ఇలాంటి కేసులకు పరిష్కారం సూచించవచ్చునని చెప్పారు. న్యాయవాదులకు గానీ, న్యాయవాద వృత్తికి గానీ ఎటువంటి ఇబ్బందీ నష్టం వాటిల్లకుండానే మధ్యవర్తిత్వం చేయవచ్చునని చెప్పారు. ఇలాంటి కేసులను న్యాయవాదుల ప్రమేయంతోనే పరిష్కరించుకొనే అవకాశం ఉందని అన్నారు. మధ్యవర్తిత్వం వహించే అంశంపై ఏర్పాటు చేస్తున్న ఈ శిక్షణా కార్యక్రమాన్ని న్యాయవాదులంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయమూర్తి కోరారు.జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టివి రాజేష్‌కుమార్ మాట్లాడుతూ, శిక్షణా కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించారు. రీసోర్సు పర్సన్లు ఎస్.అరుణాచలం, సుదర్శన్ సుందర్, రెండు జిల్లాలకు చెందిన పలు న్యాయవాదులు పాల్గొన్నారు.

# మా ఊపిరి ఉన్నంతవరకు జగన్‌తోనే పయనం

**• వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**




**ప్రొద్దుటూరు జనవరి 27(తెలుగు వెలుగు):** మా ఊపిరి ఉన్నంతవరకు జగన్ తోనే ప్రయాణిస్తామని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ అధికారంలో వున్న సమయంలో పదవి అనుభవించి ప్రస్తుతం పార్టీ గడ్డు పరిస్థితుల్లో పార్టీ ని వీడిన వారులు సంస్కారహీనులన్నారు. గతంలో 2014లో వైసిపి ప్రతిపక్షంలో వున్న సమయంలో దాదాపు 23మంది ఎమ్మెల్యేలు పార్టీ మారినా జగన్ మోహన్ రెడ్డి జంకలేదని, కానీ ఆ విధంగా పార్టీ మారిన వారిలో కేవలం ఒకరే తర్వాత ఎన్నికలలో గెలుపొందిన విషయం గుర్తించామన్నారు. జగన్ మోహన్ రెడ్డి వైసిపి నాయకులు, కార్యకర్తలకు బలమని, జగన్ కు ప్రజలు, ఆయన పోరాట పటిమ బలమని వివరించారు. జగన్ మోహన్ రెడ్డి అంటే భయం వున్న వారే విమర్శిస్తారని తెలిపారు. ఇటీవల వైసిపి రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి వైసిపి ని వీడిన సమయంలో కూటమి నాయకులు, ఏపిసిసి ఛైర్మన్ షర్మిల వైసిపి పార్టీ ని విమర్శించారని, ఒకరిద్దరు నాయకులు పార్టీని వీడగానే వైసిపి మునిగిపోయే నావ, పార్టీ మూసి వేస్తారని వ్యాఖ్యానించడం అవివేకమని, కాని అటువంటి నాయకులు ఎంత మంది పార్టీ వీడినా జగన్ మాత్రం జంకరని, అటువంటి నాయకులు వెళ్లినా ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు ఎంతో మంది వున్నారని వివరించారు. 2019 లో టిడిపి ఓడిన సమయంలో నాయకులు, ప్రజా ప్రతినిధులు పార్టీ మారిన మాట వాస్తవం కాదా, వారు వెళితే ప్రస్తుతం ఆయన అధికారంలో లేరా అని ప్రశ్నించారు. తాను మాత్రం ఊపిరి వున్నంత వరకు జగన్ తోనే వుంటానని స్పష్టం చేశారు. సూపర్ పథకాలు అమలు చేయక కూటమి నాయకులనే ప్రజలు ప్రశ్నిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాతకోట మునివంశీధర్ రెడ్డి, వైసిపి మండలాధ్యక్షులు మార్తల ఓబుళరెడ్డి, వైసిపి నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

**- జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్**



**కడప టౌన్ జనవరి 27(తెలుగు వెలుగు):** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు సిబ్బంది సహాయం చేసి ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు.

# ఎస్‌టియు యస్.యస్.సి స్టడీ మెటీరియల్ పంపిణీ



**సింహాద్రిపురం జనవరి 27(తెలుగు వెలుగు):** పదవ తరగతి విద్యార్థులు సులభంగా ఉత్తీర్ణులు కావడానికి ఎస్ టి యు ఏపీ అకాడమిక్ కమిటీ తయారు చేసిన ఎస్ఎస్సి స్టడీ మెటీరియల్ ను రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి అంగడి నాగేంద్ర,జిల్లా ఉపాధ్యక్షులు కే విజయ్ భాస్కర్ రెడ్డి జిల్లా అకడమిక్ కన్వీనర్ విజయవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బి.టెక్ రవి (మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి )సోదరుడు మారెడ్డి మాధవరెడ్డి సౌజన్యంతో సింహాద్రిపురం మండలం లోని ఎనిమిది ఉన్నత పాఠశాల లలోని 300 మంది విద్యార్థుల కు సింహాద్రిపురం మండల విద్యాశాఖధికారులు 1,2 యం ఓబులేసు , బి ప్రభుదాస్ మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఎస్టీయూ ఏపీ అకాడమిక్ కమిటీ వారు తయారుచేసిన స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఇందులో అన్ని సబ్జెక్టులకు సంబంధించి అకాడమిక్ స్టాండర్డ్ల ప్రకారం తక్కువ సమయంలో ఎక్కువ మార్కులు మరియు కనీస మార్కులు పొందేలా ముఖ్యమైన ప్రశ్నలు సమాధానాలతో రూపొందించడం జరిగిందని, ఏ బి సి డి గ్రేడ్ విద్యార్థులకు అందరికీ ఎంతో ఉపయోగకరంగా కలదని పేర్కొన్నారు. వచ్చే ఎస్ఎస్సి ఫలితాల్లో 100% ఫలితాలు సాధించడానికి అందరూ కృషి చేద్దామని తెలిపారు. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఎస్ టి యు నాయకులు అంగడి నాగేంద్ర, కె విజయ భాస్కర్ రెడ్డి కె. విజయవర్ధన్ రెడ్డి, సీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు

# మనం ఘనంగా జరుపుకునే గణతంత్ర దినోత్సవం రాజ్యాగం కల్పించిన హక్కు

**ఆలూరు,జనవరి 27(తెలుగు వెలుగు):** గణతంత్రం మనం ఘనంగా జరుపుకునేందుకు రాజ్యాంగం మన కల్పించిన హక్కు అని వైసిపి జిల్లా నాయకురాలు శశికళ అన్నారు. ఆలూరు మండలం పెద్ద హొతూరు గ్రామ మండల పరిషత్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ఆమె ముచ్చటించారు. ఈ సందర్భంగాగణతంత్ర దినోత్సవం యొక్క ఆవశ్యకత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం,
28 జనవరి 2025



# టీమిండియాకు కొత్త కోహ్లీ.. ఇక మనల్ని ఎవడ్రా ఆపేది

విరాట్ కోహ్లీ వారసుడు వచ్చేశాడు. టీమిండియాకు మరో కోహ్లీ దొరికాడు. ఇప్పుడు ఈ వ్యాఖ్యలు బాగా వినిపిస్తున్నాయి. ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్ తర్వాత నెక్స్ట్ కోహ్లీ అతడే అని చాలా మంది అభిమానులు ముక్తకంఠంతో అంటున్నారు. అచ్చం విరాట్ లాంటి బ్యాటింగ్ స్టైల్, మ్యాచ్ కంప్లీట్ అయ్యే వరకు క్రీజు నుంచి కదలకపోవడం, ప్రత్యర్థులు భీకర బౌలింగ్‌తో భయపెడుతున్నా పట్టుదలతో బ్యాటింగ్ చేయడం, సహచరుల సపోర్ట్‌తో మ్యాచ్ ఫినిష్ చేయడం, సింగిల్స్-డబుల్స్‌తో స్కోరు బోర్డును నడిపిస్తూనే కుదిరినప్పుడు అటాకింగ్‌కు దిగి అపోజిషన్‌ను వణికించడం అంతా కోహ్లీని గుర్తుచేస్తున్నాయి. మరి.. ఆడియెన్స్ మెచ్చుకుంటున్న ఆ నెక్స్ట్ విరాట్? ఎవరు అనేది ఇప్పుడు చూద్దాం..స్తంభంలా పాతుకుపోయాడు!తిలక్ వర్మ తదుపరి కోహ్లీ అని సోషల్ మీడియాలో నెటిజన్స్ మెచ్చుకుంటున్నారు. చాలా మంది ఫ్యాన్స్‌ది కూడా ఇదే మాట. దీనికి కారణం ఇంగ్లండ్‌పై అతడు



ఆడిన మార్వలెస్ ఇన్నింగ్స్ అని చెప్పాలి. చెపాక్ టీ20 మ్యాచ్‌లో 55 బంతుల్లో 72 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మూడో ఓవర్‌లో క్రీజులోకి వచ్చిన హైదరాబాదీ బ్యాటర్.. ఆఖరి పరుగు వరకు అక్కడే పాతుకుపోయాడు. మ్యాచ్‌ను ముగించి గానీ అక్కడి నుంచి కదల్లేదు. అటాకింగ్ బ్యాటర్ అయిన తిలక్.. నిన్న మాత్రం మెచ్యూర్డ్ ఇన్నింగ్స్ ఆడాడు. 4 బౌండరీలు బాదిన అతడు.. 5 భారీ సిక్సులతో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకపడ్డాడు. అచ్చం కోహ్లీలాగే..ఓపెనర్లు ఇద్దరూ 20 పరుగుల్లోపే ఔటైనా, కెప్టెన్ సూర్య, హార్దిక్ సహా కీలక బ్యాటర్లు అంతా పెవిలియన్‌కు చేరుకున్నా తిలక్ మాత్రం భయపడకుండా బ్యాటింగ్ చేశాడు. టీమ్‌ను తాను గెలుపు తీరాలకు చేరుస్తానని నమ్మి అదే చేసి చూపించాడు. తన బలాన్ని నమ్ముకుంటూనే.. ఇతర బ్యాటర్ల నుంచి ఎంత సాయం అవసరమో అంతా రాబట్టాడు. యాంకర్ ఇన్నింగ్స్ ఆడుతూ ఒక ఎండ్‌ను కాపాడాడు. మరో ఎండ్‌లో ఉన్న బ్యాటర్లను ఎలా ఆడాలో చెప్పి ఫలితం రాబట్టాడు. అతడి మెచ్యూరిటీ, టెక్నిక్, స్కిల్ లెవల్, గేమ్ అవేర్‌నెస్, ఆలోచనా తీరు.. ఇవన్నీ చూసిన ఎక్స్‌పర్ట్స్ నెక్స్ట్ కోహ్లీ అని మెచ్చుకుంటున్నారు. అయితే విరాట్‌లా ఎదగాలంటే నిలకడగా ఇలాంటి ఇన్నింగ్స్‌లు ఆడాలని సూచిస్తున్నారు.

# రోహిత్-కోహ్లీ వల్లే కాలేదు.. తిలక్ వర్మ సాధించి చూపించాడు

భారత జట్టు మరో అద్వితీయ విజయాన్ని అందుకుంది. చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టీ20లో 2 వికెట్ల తేడాతో విక్టరీ కొట్టింది టీమిండియా. ప్రత్యర్థి విసిరిన 166 పరుగుల లక్ష్యాన్ని మరో 4 బంతులు ఉండగానే ఛేదించింది. హైదరాబాదీ తిలక్ వర్మ (55 బంతుల్లో 72 నాటౌట్) స్టన్నింగ్ నాక్‌తో మెన్ ఇన్ బ్లూను విజయతీరాలకు చేర్చాడు. పోయిందనుకున్న మ్యాచ్‌లో పట్టుదలతో ఆఖరి వరకు ఆడి టీమ్‌కు విజయాన్ని అందించాడు. ఇదే క్రమంలో ఓ అరుదైన ఘనత అందుకున్నాడు. అది ఏంటనేది ఇప్పుడు చూద్దాం..కొత్త చరిత్ర!విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ చేయలేనిది తిలక్ వర్మ సాధించాడు. టీ20 క్రికెట్‌లో ఈ ఇద్దరు స్టార్లు అందుకోని ఓ ఘనతను తెలుగు కుర్రాడు అందుకున్నాడు. టీ20 క్రికెట్‌లో రెండు డిస్మిసల్స్ మధ్య అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా ఆల్‌టైమ్ రికార్డ్ క్రియేట్ చేశాడు తిలక్. గతేడాది



సౌతాఫ్రికాతో జరిగిన టీ20లో 20 పరుగులు చేసిన ఈ లెఫ్టార్మ్ బ్యాటర్.. ఆ తర్వాత వరుసగా 4 ఇన్నింగ్స్‌ల్లో నాటౌట్‌గా ఉన్నాడు. ఈ మ్యాచుల్లో 107 నాటౌట్, 120 నాటౌట్, 19 నాటౌట్, 72 నాటౌట్‌గా అతడి స్కోర్లు ఉన్నాయి. మొత్తంగా గత డిస్మిసల్‌కు ఇప్పటికి అతడి బ్యాట్ నుంచి 318 పరుగులు వచ్చాయి. తద్వారా పొట్టి ఫార్మాట్‌లో రెండు డిస్మిసల్స్ మధ్య అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా అతడు చరిత్ర సృష్టించాడు.టాప్-5లో ఎవరెవరు?టీ20ల్లో రెండు డిస్మిసల్స్ మధ్య అత్యధిక పరుగులు చేసిన వారి జాబితాలో మార్క్ చాప్‌మన్ (271 పరుగులు), ఆరోన్ ఫించ్ (240), శ్రేయస్ అయ్యర్ (240), డేవిడ్ వార్నర్ (239) టాప్-5లో ఉన్నారు. అందరికంటే పైన ఉన్నాడు తిలక్. కోహ్లీ, రోహిత్‌లు పొట్టి ఫార్మాట్‌లో ఎన్నో రేర్ ఫీట్స్ నమోదు చేశారు. పరుగుల వరద పారించారు. కానీ ఇలా ఒక డిస్మిసల్‌కు ఇంకో డిస్మిసల్‌కు మధ్య అత్యధిక పరుగులు మాత్రం బాదలేదు. దీంతో రేర్ ఫీట్ సాధించిన తిలక్‌ను అంతా ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. అతడు ఇలాగే ఆడుతూ టీమిండియాకు రియల్ మ్యాచ్ సూచిస్తున్నారు.

# అందరూ తిలక్‌ను పొగుడుతున్నారు.. కానీ గేమ్ చేంజర్‌ను మర్చిపోతున్నారు

టీ20 క్రికెట్‌లో భారత్ జోరు మామూలుగా లేదు. గతేడాది జరిగిన పొట్టి ప్రపంచ కప్-2024 దగ్గర నుంచి ఇప్పటివరకు ఆ ఫార్మాట్‌లో అప్రతిహతంగా దూసుకెళ్తోంది టీమిండియా. ప్రస్తుతం జరుగుతున్న ఇంగ్లండ్ సిరీస్‌లోనూ కుర్రాళ్లతో నిండిన సూర్య సేన అద్భుత విజయాలు అందుకుంటూ అదరగొడుతోంది. నిన్న చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా జరిగిన రెండో టీ20లో మన జట్టు 2 వికెట్ల తేడాతో విజయాన్ని అందుకుంది. చివరి వరకు ఉత్కంఠగా జరిగిన ఈ మ్యాచ్‌లో హైదరాబాదీ తిలక్ వర్మ స్టన్నింగ్ ఇన్నింగ్స్‌తో టీమ్‌ను గెలుపు తీరాలకు చేర్చాడు. అయితే గేమ్ చేంజర్ మాత్రం మరో ప్లేయర్ ఉన్నాడు. అతడు ఎవరు అనేది ఇప్పుడు చూద్దాం..

మర్చిపోతే ఎలా?టార్గెట్ 166. స్కోరు బోర్డు మీదకు 20 పరుగులు కూడా చేరకముందే ఓపెనర్లు అభిషేక్ శర్మ (5), సంజూ శాంసన్ (12) పెవిలియన్ బాట పట్టారు. కాపాడతాడని అనుకున్న కెప్టెన్ సూర్యకుమార్ కూడా 12 పరుగులు చేసి క్రీజును వీడాడు. ధృవ్ జురెల్ (4), హార్దిక్ పాండ్యా (7) కూడా ఫెయిలయ్యారు. అయితే మొండిగా



క్రీజులో పాతుకుపోయిన తిలక్ (55 బంతుల్లో 72 నాటౌట్) మ్యాచ్ ఫినిష్ చేసే వరకు వదల్లేదు. వాషింగ్టన్ సుందర్ (19 బంతుల్లో 26)తో పాటు ఆఖర్లో రవి బిష్ణోయ్ (9 నాటౌట్) సాయంతో జట్టుకు విక్టరీ అందించాడు. క్లిష్ట పరిస్థితులు, తీవ్ర ఒత్తిడి మధ్య తిలక్ ఆడిన తీరు, ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లిన విధానం, కంపోజర్ అంతా నెక్స్ట్ లెవల్ అనే చెప్పాలి. అందుకే అంతా అతడిపై ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. అయితే మరో హీరో బిష్ణోయ్‌ను అందరూ మర్చిపోతున్నారు.ఒంటరి పోరాటం!చెపాక్ టీ20లో తిలక్ ఒక ఎండ్‌లో పాతుకుపోయాడు. కానీ మరో ఎండ్ నుంచి పెద్దగా సహకారం అందలేదు. సుందర్, అక్షర్ పటేల్ కీలక సమయంలో ఔట్ అవడంతో భారత్ కష్టాల్లో పడింది. విజయానికి ఆఖరి 18 బంతుల్లో మరో 20 పరుగులు కావాలి. చేతిలో 2 వికెట్లు మాత్రమే ఉన్నాయి. ఈ తరుణంలో క్రీజులోకి వచ్చిన స్పిన్నర్ బిష్ణోయ్ ధైర్యంగా బ్యాటింగ్ చేశాడు. అప్పటికే 3 వికెట్లు తీసిన కార్స్ బౌలింగ్‌లో లెగ్ సైడ్ బ్యూటిఫుల్ ఫ్లిక్ షాట్‌తో 4 పరుగులు రాబట్టాడు. అలాగే లివింగ్‌స్టన్ బౌలింగ్‌లో మరో బౌండరీ బాదాడు.టర్నింగ్ పాయింట్!బిష్ణోయ్ చేసిన 9 పరుగులతో తిలక్ మీద ప్రెజర్ తగ్గింది. దీంతో అతడు మిగిలిన పనిని ఆడుతూ పాడుతూ పూర్తి చేశాడు. బిష్ణోయ్ వికెట్ పడి ఉంటే గెలుపు కష్టమయ్యేది. అతడు ఔట్ అవ్వకపోవడమే గాక కీలకమైన పరుగులు చేశాడు. ఫోర్లు బాది ఇంగ్లండ్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. తిలక్ ఇన్నింగ్స్‌ను తక్కువ చేయడానికి లేదు. అతడ్ని ఎంత పొగిడినా తక్కువే. అదే టైమ్‌లో మ్యాచ్‌ను మలుపు తిప్పిన బిష్ణోయ్‌ను కూడా మెచ్చుకోవాల్సిందే.

# హైదరాబాదీని క్లీన్ బౌల్డ్ చేసిన బాలీవుడ్ సింగర్..!

**జనై భోస్లేతో ప్రేమలో సిరాజ్..?**

హైదరాబాదీ బౌలర్ మహ్మద్ సిరాజ్ ప్రేమలో పడ్డట్లు తెలుస్తున్నది. ప్రముఖ సింగర్‌తో డేటింగ్‌లో ఉన్నట్లు సోషల్ మీడియాలో ఈ వార్త తెగ వైరల్ అవుతున్నది. తాజాగా సింగర్ బర్త్ డే వేడుకల్లో సిరాజ్ పాల్గొన్నాడు. ఇద్దరు చాలా సన్నిహితంగా కనిపించడంతో వార్తలను మరింత బలం చేకూరినట్లయ్యింది. ఇక సింగర్ ఎవరో కాదు ఆశా భోస్లే మనుమరాలు జనై భోస్లే. జనై సైతం బాలీవుడ్‌లో సింగర్‌గా రాణిస్తున్నది. ఇటీవల జనై 23వ బర్త్‌డే వేడుకలను జరుపుకున్నది. బర్త్‌డే పార్టీ ఫొటోలను ఇన్‌స్టాలో షేర్ చేసింది. వేడుకల్లో సిరాజ్, జనై ఇద్దరూ ఒకరినొకరు చూస్తూ నవ్వుతూ కనిపించారు. ఇద్దరూ సన్నిహితంగా ఉండడంతో ప్రేమలో ఉన్నారనే ప్రచారం



జరుగుతున్నది.ఇన్‌స్టాలోనూ ఒకరినొకరు ఫాలో అవుతుండడం విశేషం. అదే సమయంలో జైన భోస్లే ఇన్‌స్టాలో ఐపీఎల్‌లో కేవలం గుజరాత్ టైటాన్స్ జట్టును మాత్రమే ఫాలో అవుతుండడం గమనార్హం. ఐపీఎల్ 2025 సీజన్‌లో మహ్మద్ సిరాజ్ గుజరాత్ తరఫున బరిలోకి దిగనున్నాడు. జెడ్డా వేదికగా జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో గుజరాత్ టైటాన్స్ ఈ హైదరాబాదీ బౌలర్‌ను రూ.12.25కోట్లకు కొనుగోలు చేసింది. సిరాజ్‌ను గుజరాత్ కొనుగోలు చేసినప్పటి నుంచి.. ఆ జట్టు ఫాలో అవుతూ వస్తున్నది. సిరాజ్‌తో ప్రేమలో ఉండ డంతోనే జనై భోస్లే ఆ జట్టును ఫాలో అవు తుందని పలువురు కామెంట్స్ చేస్తున్నారు. అయితే, స్పందించాల్సిందే.

# వచ్చే వారం రానున్న ఐపీఓలు.. లిస్టింగ్ కంపెనీలివే..

స్టాక్ మార్కెట్లో మళ్లీ ఐపీఓల వారం వచ్చేసింది. ఈసారి జనవరి 27 నుంచి ప్రారంభమయ్యే వారంలో 2 కొత్త 6 కంపెనీలు స్టాక్ మార్కెట్లో లిస్ట్ కానున్నాయి. ఆ కంపెనీల వివరాలేంటో ఇక్కడ చూద్దాం.దేశీయ స్టాక్ మార్కెట్లో మళ్లీ ఐపీఓల వీక్ రానే వచ్చింది. జనవరి 27 నుంచి ప్రారంభమయ్యే వారంలో ఈసారి తక్కువ కార్యకలాపాలు ఉండనున్నాయి. ఎందుకంటే పెట్టుబడిదారులకు కేవలం రెండు కొత్త ఐపీఓలు మాత్రమే ఈసారి అందుబాటులో ఉంటాయి. కొత్తగా ప్రారంభమయ్యే ఐపీఓలలో ఒకటి మెయిన్‌బోర్డ్ విభాగంలో డాక్టర్ అగర్వాల్ హెల్త్‌కేర్ కంపెనీకి సంబంధించినది. దీంతోపాటు 6 కంపెనీలు స్టాక్ మార్కెట్లో లిస్ట్ కానున్నాయి. అయితే ఈ వారం ప్రారంభమయ్యే ఐపీఓలు, లిస్టింగ్ కంపెనీల వివరాలను ఇక్కడ తెలుసు కుందాం.జనవరి 27 నుంచి ప్రారంభ మయ్యే వారంలో కొత్త ఐపీఓలు1. మల్పానీ పైప్స్ అండ్ ఫిట్టింగ్స్ ఐపీఓ (మల్పానీ పైప్స్)ఈ ఐపీఓ జనవరి 29న ప్రారంభ మవుతుంది. జనవరి 31న ముగుస్తుంది. ఇది విభాగానికి చెందిన ఒక ఇష్యూ కాగా, రూ.25.92 కోట్ల మేర మొత్తం ఫండ్ రైజింగ్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఐపీఓలో ఒక్కో షేరుకు రూ.85-90 మధ్య ధరను నిర్ణయించారు.



మొత్తం 1600 షేర్లను ఒక లాట్‌గా నిర్ణయించారు. ఈ షేర్లు ఫిబ్రవరి 5న లిస్టింగ్ కానున్నాయి.2. డాక్టర్ అగర్వాల్ హెల్త్‌కేర్ ఐపీఓఇది మరొక కీలక జనవరి 29న ప్రారంభమై, జనవరి 31న ముగుస్తుంది. ఇది మెయిన్‌బోర్డ్ మార్కెట్‌కు చెందినది. డాక్టర్ అగర్వాల్ హెల్త్‌కేర్ సుమారు రూ. 3,027.26 కోట్లు సేకరించాలనుకుంటోంది. ఈ షేర్ల ధర బ్యాండ్‌ను ఒక్కో షేరుకు రూ.382-402గా నిర్ణయించారు. ఈ షేర్లు ఫిబ్రవరి 5నమరియులిస్ట్ కావచ్చు. హెల్త్‌కేర్ రంగంలో పెట్టుబడులు పెంచాలనుకునే వాళ్ళకు ఇది మంచి అవకాశంగా ఉంటుందని ఆశిస్తున్నారు.ఇప్పటికే మొదలైన ఐపీఓలు ఎనర్జీ ఐపీఓ ఈ ఐపీఓ రూ.72.30 కోట్ల మేర ఇష్యూ అవుతుంది. జనవరి 23న ప్రారంభమైన ఈ ఐపీఓ, జనవరి 27న ముగుస్తుంది. ఈ ఇష్యూ జనవరి 30న లిస్టింగ్ అవుతుంది. షేర్ల ధర బ్యాండ్ రూ.235-250 మధ్య ఉంటుంది. పెట్టుబడిదారులు ఒక్కో లాట్‌లో 600 షేర్లను బిడ్ చేయవచ్చు.2. హెచ్.ఎం. ఎలక్ట్రో మెక్ ఐపీఓఈ ఐపీఓ రూ.27.74 కోట్లతో జనవరి 24న ప్రారంభమై, జనవరి 28న ముగుస్తుంది. ఈ షేర్ల ధర బ్యాండ్ రూ.71-75 మధ్య ఉంటుంది. లాట్ సైజు 1600 షేర్లుగా నిర్ణయించబడింది. జనవరి 31న ఈ షేర్లు లో లిస్ట్ అవుతాయి.లాజిస్టిక్స్ కామర్స్ ఐపీఓఈ ఐపీఓ రూ.25.07 కోట్లు సేకరించేందుకు 24 జనవరి నుంచి 28 జనవరి వరకు ప్రారంభమైంది. ఇప్పటి వరకు దాదాపు 6 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. షేర్ల ధర పరిధి రూ.95-102 మధ్య ఉంది. లాట్ సైజు 1200 షేర్లు. ఈ షేర్లు జనవరి 31న లిస్టింగ్ అవుతాయి.

# పైపైకి వెళ్తున్న పసిడి రేట్లు.. నేటి ధరలు ఎలా ఉన్నాయంటే..

పసిడి ప్రియులకు షాకింగ్ న్యూస్. తగ్గుతాయని భావించిన పసిడి రేట్లు క్రమంగా పైపైకి చేరుతున్నాయి. ఈ క్రమంలో పుత్తడి ధరలు మళ్లీ 80 వేల స్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో నేడు దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

ఈరోజు (జనవరి 26, 2025న) బంగారం, వెండి కొనుగోలు చేయాలని చూస్తున్న వారికి అలర్ట్. అయితే ఈరోజు ఆదివారం అయిన నేపథ్యంలో పసిడి ధరలు స్థిరంగా ఉన్నాయి. ఈ క్రమంలో ప్రకారం నేడు ఉదయం 6.15 గంటల నాటికి దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 80,110గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ. 73,434కు చేరుకుంది.మరోవైపు హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 80,370 స్థాయిలో ఉండగా, 22 క్యారెట్ల పుత్తడి రేటు రూ. 73,673గా ఉంది. గత వారంలో 78 వేల స్థాయిలో ఉన్న పసిడి ధరలు ప్రస్తుతం 80 వేలను దాటేశాయి. అంతేకాదు వీటి ధరలు మరికొన్ని రోజుల్లో ఇంకా పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.దేశంలోని ప్రధాన నగరాల్లో 22 క్యారెట్లు, 24 క్యారెట్ల బంగారం ధరలు చెన్నైలో బంగారం ధర రూ. 73,773 రూ. 80,480 ఢిల్లీలో బంగారం ధర రూ. 73,434 రూ. 80,110హైదరాబాద్‌లో బంగారం ధర రూ. 73,673 రూ. 80,370 విశాఖపట్నంలో బంగారం ధర రూ. 73,673 రూ. 80,370ముంబైలో బంగారం ధర రూ. 73,563 రూ. 80,250 కోల్‌కతాలో బంగారం ధర రూ. 73,462 రూ. 80,140బెంగళూరులో బంగారం ధర రూ. 73,618 రూ. 80,310 జైపూర్‌లో బంగారం ధర రూ. 73,553 రూ. 80,240వెండి రేట్లు ఎలా ఉన్నాయంటే..ఇక నేటి వెండి రేట్ల విషయానికి వస్తే ఈరోజు ఢిల్లీలో వెండి ధరలో ఎటువంటి హెచ్చుతగ్గులు లేవు. ఈ క్రమంలో కిలో వెండి ధర రూ.91,570గా ఉంది. ఇక హైదరాబాద్, విజయవాడలో కేజీ వెండి రేటు రూ. 91,880 స్థాయిలో కలదు.బంగారం స్వచ్ఛతను ఇలా తెలుసుకోండి..బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) ద్వారా హాల్ మార్కులు ఇస్తారు. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999, 23 క్యారెట్‌లపై 958, 22 క్యారెట్‌పై 916, 21 క్యారెట్‌పై 875, 18 క్యారెట్‌పై 750 అని రాసి ఉంటుంది. ఎక్కువగా బంగారాన్ని 22 క్యారెట్లలో విక్రయిస్తుండగా, కొందరు 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తున్నారు. 24 క్యారెట్ల బంగారం 99.9% స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో 9% రాగి, వెండి, జింక్ వంటి ఇతర లోహాలను కలపడం ద్వారా ఆభరణాలను తయారు చేస్తారు.



# అరుంధతీ భట్టాచార్య, పవన్ గోయెంకాకు పద్మశ్రీ



**న్యూఢిల్లీ:** ఈ ఏడాదికి గాను కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను ప్రకటించింది. వాణిజ్య, పారిశ్రామిక రంగం నుంచి మొత్తం 10 మందికి ఈ పురస్కారాలు వరించాయి. జపాన్ వాహన సంస్థ సుజుకీ మోటార్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దివంగత ఒసాము సుజుకీకి పద్మ విభూషణ్ దక్కగా.. తమిళనాడుకు చెందిన నల్లి సిల్క్స్ వ్యవస్థాపకులు నల్లి కుప్పుస్వామి చెట్టి, గుజరాత్‌కు చెందిన జైడస్ లైఫ్ సైన్సెస్ చైర్మన్ పంకజ్ పటేల్‌కు పద్మ భూషణ్ లభించింది. కాగా, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ మాజీ చైర్‌పర్సన్, సేల్స్‌ఫోర్స్ ఇండియా ప్రస్తుత చైర్‌పర్సన్, సీఈఓ అరుంధతీ భట్టాచార్యకు పద్మశ్రీ దక్కింది. దేశీయ వాహన సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా మాజీ ఎండీ, భారత స్పేస్ ప్రోగ్రామ్ ఇన్‌స్పేస ప్రస్తుత చైర్మన్ పవన్ గోయెంకా, ఎవాన్ సైకిల్స్ ఎండీ ఓంకార్ సింగ్ పాహ్వా, యాక్సెల్ పార్ట్‌నర్ వ్యవస్థాపక భాగస్వామి ప్రశాంత్ ప్రకాశ్, హాట్సన్ ఆగ్రో ప్రొడక్ట్ చైర్మన్ ఆర్‌జీ చంద్రమోగన్, సెంచురీ ప్లైబోర్డ్స్ సజ్జన్ భజంకకు సైతం పద్మశ్రీ లభించింది.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం


# హ్యాపీ రిపబ్లిక్ డే అంటూ అర్జున్ సర్కార్ సెల్యూట్.. హిట్ 3 లుక్‌తో నాని థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్

గతేడాది సరిపోదా శనివారం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు నాని ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి హిట్ ఫ్రాంచైజీ హిట్ 3 ఇప్పటికే శైలేష్ కొలను దర్శకత్వంలో వచ్చిన హిట్, హిట్-2 చిత్రాలు సూపర్ హిట్‌గా నిలిచాయి. ఇక హిట్ 3 కోసం అర్జున్ సర్కార్ డ్యూటీలో చేరిపోయాడు.. అంటూ మేకర్స్ నాని పాత్రపై స్నీక్ పీక్ అందిస్తూ గ్లింప్స్ విడుదల చేశారని తెలిసిందే. మంచు పర్వతాల మధ్య కారుతో దూసుకుపోతున్న హిట్ ఆఫీసర్‌ని ఇద్దరు పోలీస్ ఆఫీసర్లు ఛేజ్ చేస్తున్న సన్నివేశాలు హైప్ పెంచేస్తున్నాయి.



భారతదేశం, భారతీయుల అమర స్ఫూర్తికి వందనం. హిట్ టీం తరపున గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. 3 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా సినిమా థియేటర్లలోకి వస్తోందని తెలియజేస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. నాని గన్ పట్టుకొని సెల్యూట్ చేస్తున్న పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని వాల్‌పోస్టర్ సినిమా, నాని హోం బ్యానర్ యునానిమస్ ప్రొడక్షన్స్ పై ప్రశాంతి త్రిపురనేని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే హిట్ ఆఫీసర్ అర్జున్ సర్కార్‌గా నాని సిగార్ తాగుతూ, రక్తపు చేతులతో కారు నడుపుతూ, మరోవైపు గొడ్డలితో స్టైలిష్‌గా కనిపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు నాని. ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# రిపబ్లిక్ డే స్పెషల్.. హైప్ పెంచేస్తున్న సుధీర్ బాబు సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ జటాధర లుక్




టాలీవుడ్ యాక్టర్ నవ దళపతి సుధీర్ బాబు నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ జటాధర తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. రిపబ్లిక్ డే సందర్భంగా వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్‌ను షేర్ చేశారు. పాపులర్ జీ స్టూడియోస్ ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం కానుంది. యాక్షన్‌తో నిండిన, ఉత్కంఠభరితమైన సన్నివేశాలతో సాగే జటాధార మీ మనసును కదిలించబోతుంది. షూటింగ్ ఫిబ్రవరిలో ప్రారంభమవుతుంది. అంటూ రిపబ్లిక్ డే సందర్భంగా అప్‌డేట్ అందించారు మేకర్స్. అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించే నిర్మాణ విలువలతో సినిమా ఉండబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలు కానుంది. ఈ చిత్రాన్ని శివన్ నారంగ్, ప్రేర్నా అరోరా, నిఖిల్ నందా, ఉజ్వల్ ఆనంద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతేడాది హరోం హర, మా నాన్న సూపర్ హీరో సినిమాలో ప్రేక్షకుల ముందుకొచ్చాడు సుధీర్ బాబు. ఈ సారి రూటు మార్చి సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌తో రాబోతుండటంతో ప్రేక్షకుల్లో పెరిగిపోతుంది.

# 'దళపతి 69' నుంచి విజయ్ సెకండ్ లుక్ రిలీజ్



తమిళ సూపర్ స్టార్ దళపతి విజయ్ మరికొన్ని రోజుల్లో సినిమాలు దూరమవుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన విజయ్ తమిళ వెట్రి కళగం అనే పార్టీని స్థాపించాడు. ఇక నుంచి తాను పూర్తిగా రాజకీయల్లోనే ఉంటానని.. ఇదే తన చివరి చిత్రం అంటూ దళపతి69 ప్రాజెక్ట్‌ను ప్రారంభించాడు. జన నాయగన్ (ప్రజల నాయకుడు) అనే టైటిల్‌తో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను కార్తీ (ఖాకీ) సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న హెచ్.వినోద్ దర్శకత్వం వహించబోతున్నాడు. రిపబ్లిక్ డే కానుకగా ఈరోజు ఉదయం చిత్రం నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టైటిల్‌ను రివీల్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా మూవీ నుంచి విజయ్ సెకండ్ లుక్ పోస్టర్‌ను వదిలారు. కొరడా పట్టుకుని ఉన్న విజయ్ లుక్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ మూవీని నిర్మించనుంది. ప్రేమలు ఫేమ్ మమితా బైజు ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాను అక్టోబర్ 2025న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

# భీమవరంలో వెంకటేశ్ సంక్రాంతికి వస్తున్నాం టీం.. ఇంతకీ స్పెషల్ ఏంటో తెలుసా..?

ఇటీవలే విడుదలైన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బాక్సాఫీస్‌ను చేస్తోంది టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్ అండ్ టీం. అనిల్ రావిపూడి దర్శకత్వం హించిన ఈ చిత్రంలో ఐశ్వర్యారాజేశ్, మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించారు. బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తూ చాలా ప్రాంతాల్లో ఇప్పటికీ హౌస్‌ఫుల్ షోలతో స్క్రీనింగ్ అవుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. బ్లాక్ బస్టర్ సంభవంలో భాగంగా వెంకీ టీం ఇవాళ భీమవరంలో సందడి చేయనుంది. రాజమండ్రిలోని శ్యామలా థియేటర్‌ను సందర్శించనుంది. అభిమానులతో కలిసి సినిమా సక్సెస్ సెలబ్రేషన్స్‌లో పాల్గొననుంది. ఇప్పటికే సంక్రాంతికి వస్తున్నాం అనిల్ రావిపూడి, వెంకటేశ్, శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ హ్యాట్రిక్ కాంబోలో విడుదలై నార్త్ అమెరికా-2.3 మిలియన్ డాలర్లు (రూ.19 కోట్లకుపైగా) రాబట్టి.. యూఎస్‌ఏలో ఆల్‌టైమ్ హయ్యెస్ట్ గ్రాస్ సాధించిన సినిమాగా నిలిచిన విషయం తెలిసిందే. ఈ చిత్రంలో నరేశ్, పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, కోలీవుడ్ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మించారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన కాకుండా.



# నాకు ఎప్పుడూ బాయ్‌ఫ్రెండ్ ఉండాలని కోరుకున్నా.. ఇంట్రెస్టింగ్‌గా వెట్రిమారన్ టీం బ్యాడ్‌గర్ల్ టీజర్

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న దర్శకుల్లో టాప్‌లో ఉంటారు బాలీవుడ్ డైరెక్టర్ అనురాగ్ కశ్యప్, కోలీవుడ్ డైరెక్టర్ వెట్రిమారన్ ఈ ఇద్దరి సమర్పణలో వస్తోన్న తాజా చిత్రం బ్యాడ్‌గర్ల్. అంజలి శివరామన్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

నాకు ఎప్పుడూ బాయ్‌ఫ్రెండ్ ఉండాలని కోరుకున్నానంటూ అంజలి శివరామన్ చెప్పే సంభాషణలతో మొదలైంది టీజర్. స్కూల్ స్టేజీ నుంచే తోటి విద్యార్థులలాగే తనకు ఓ బాయ్‌ఫ్రెండ్ ఉండాలనుకునే అమ్మాయి కథ నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు టీజర్ హింట్ ఇచ్చేస్తుంది. బాయ్‌ఫ్రెండ్ వచ్చిన తర్వాత అమ్మాయి ఎలాంటి వ్యసనాలను బానిసగా మారిపోయిందనేది సినిమాలో చూపించనున్నట్టు టీజర్ చెబుతోంది.

ఏ గ్రాస్ రూట్ ఫిల్మ్ కంపెనీ ప్రొడక్షన్ బ్యానర్‌పై వెట్రిమారన్ తెరకెక్కిస్తున్నారు. అమిత్ త్రివేది సంగీతం అందిస్తున్నాడు. ఆఫ్ ఏజ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రానికి వర్ష భరత్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్నాడు. ఆసక్తికరంగా ఉన్న టీజర్‌పై మీరూ ఓ లుక్కేయండి.




# దొంగగా మారిన నితిన్.. 'రాబిన్‌హుడ్' మేకింగ్ వీడియో రిలీజ్

టాలీవుడ్ హీరో నితిన్ వెంకీ కుడుముల కాంబోలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్ భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. ఇప్పటికే మువీ నుంచి టీజర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది.




అయితే నేడు రిపబ్లిక్ డే సందర్భంగా మూవీ నుంచి మేకింగ్ వీడియోను విడుదల చేశారు మేకర్స్. ఈ మూవీలో నితన్ రాబిన్ హుడ్‌గా ఎలా మారాడో చూపించారు మేకర్స్.

ఈ సినిమా విషయానికి వస్తే.. నితిన్ ఇందులో రాబిన్ హుడ్ అనే దొంగ పాత్రలో నటిస్తున్నాడు. భారతీయులందరిని తన సోదరులు, సోదరీమణులుగా భావించి, వారి నుంచి డబ్బు దొంగిలిస్తుంటాడు నితిన్. ఈ క్రమంలోనే అతడికి ఎదురైన సంఘటనలు ఏంటి.. అనేది తెలియాలంటే సినిమా వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే. ఇక భీష్మ సినిమా తర్వాత నితిన్ ఈ కాంబోలో మరో హిట్ కొట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా.. వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# రిపబ్లిక్ డే స్పెషల్.. కీ అప్‌డేట్ షేర్ చేసిన విజయ్ దేవరకొండ టీం



టాలీవుడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో విజయ్ దేవరకొండ నటిస్తోన్న చిత్రం వీడీ 14 టాక్సీవాలా ఫేం రాహుల్ సంకీర్త్యన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. రిపబ్లిక్ డే సందర్భంగా అభిమానుల కోసం ఆసక్తికర వార్తను షేర్ చేశారు మేకర్స్. ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. ఇక ప్రొడక్షన్ దశలోకి వచ్చేసింది.. అంటూ వీడీ 14 పూజా కార్యక్రమాలతో లాంచ్ అయిన విషయాన్ని తెలియజేస్తూ ఫొటోలు షేర్ చేశారు మేకర్స్. వలసరాజ్య చరిత్రను మొదలుపెట్టేందుకు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మొదటి అడుగు పడింది.. త్వరలోనే షూటింగ్ మొదలు కానుందని తెలియజేశారు మేకర్స్. ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇతిహాసాలు రాయలేదు.. అవి హీరోల రక్తంలో ఇమిడిపోయాయి.. అంటూబీటలు వారిన నేలపై గుర్రపు స్వారీ చేస్తున్న ఓ లెజెండ్ విగ్రహాన్ని చూపించగా.. 1854-1878 మధ్యకాలంలో సాగే కథతో సినిమా రాబోతున్నట్టు తెలియజేస్తూ విడుదల చేసిన ప్రీ లుక్ ఒకటి ఇప్పటికే నెట్టింట క్యూరియాసిటీ పెంచేస్తుంది.

# పది రోజులుగా వెంటిలేటర్‌పై.. ప్రముఖ దర్శకుడు షఫీ మృతి



మలయాళ డైరెక్టర్ షఫీ గుండెపోటుతో కన్నుమూశారు. ఈ నెల 16 షఫీ (56)కి గుండెపోటు . ఆయన్ను కుటుంబసభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. పది రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్సపొందుతున్న ఆయన ఆరోగ్యపరిస్థితి విషమించడంతో శనివారం అర్ధరాత్రి తుదిశ్వాస విడిచినట్టు డాక్టర్లు వెల్లడించారు. ఆద్యతే కన్మణి సినిమాతో అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ మొదలుపెట్టాడు షఫీ. ఆయన కెరీర్‌లో పృథ్వీరాజ్ సుకుమారన్, మమ్ముట్టి, కుంచకో బోబన్, బిజూమీనన్, విక్రమ్ లాంటి స్టార్ హీరోలతో సినిమాలు తెరకెక్కించి వన్ ఆఫ్ ది లీడింగ్ డైరెక్టర్లలో ఒకరిగా ఓ వెలుగు వెలిగాడు. ఆయన మృతి పట్ల సినీ, రాజకీయ ప్రముఖులు, అభిమానులు తీగ్ర్భాంతి వ్యక్తం చేశారు. షఫీ సోదరుడు రఫీ.. పాపులర్ రచయిత-దర్శకుల ద్వయం రఫీ-మెకార్టిన్‌లో ఒకరు కాగా.. షఫీ అంకుల్ దివంగత చిత్రనిర్మాత సిద్ధిఖీ. ఎర్నాకులంలోని సాయంత్రం 4 గంటలకు షఫీ అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656